www.asthram.com
సామాన్యుడి అస్త్రం
తెలుగు దినపత్రిక
శనివారం 4 అక్టోబర్ 2025
సంగారెడ్డి సంచిక :37 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## భారత్ వృద్ధిరేటు అంచనాలు తగ్గింపు

భారత్ వృద్ధిరేటు అంచనాలను ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఎడిఒ) తగ్గించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ వృద్ధిరేటు 6.5 శాతంగా ఉండొచ్చని ఆసియాన్ డెవలప్‌మెంట్ ఔట్‌లుక్ నివేదిక వెల్లడించింది. ఈ యేడాది ప్రథమార్ధంలో 7.8 శాతం వృద్ధిరేటు నమోదు చేసినా.. ద్వితీయార్థంలో అదికాస్త తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.మెరుగైన వినియోగం, ప్రభుత్వ వ్యయం కారణంగా 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో జిడిపి వృద్ధిరేటు 7.8 శాతంగా నమోదైంది. అయితే అమెరికా ప్రభుత్వం విధించిన సుంకాల ప్రభావం ఎగుమతులపైనా పడుతుందని, అందువల్లే ఈ ఆర్థిక సంవత్సరం రెండోభాగంతో పాటు వచ్చే ఏడాదిలోనూ వృద్ధి రేటు తగ్గనుంది.

# లిక్కర్ షాపులకు దసరా కిక్కు..



- రికార్డ్ స్థాయిలో మద్యం అమ్మకాలు
- సెప్టెంబర్ 30వ తేదీన రూ. 333 కోట్ల మద్యాన్ని మందుబాబులు కొనుగోలు
- దసరా పండుగ సందర్భంగా రాష్ట్రంలో రికార్డు స్థాయిలో అమ్మకాలు
- ఈ రెండు రోజుల్లో దాదాపు రూ.419 కోట్ల మద్యం అమ్మకాలు

హైదరాబాద్

తెలంగాణలో మద్యం అమ్మకాలు మరోసారి రికార్డు స్థాయికి చేరాయి. దసరా పండుగ సందర్భంగా రాష్ట్రంలో రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిగాయి. ప్రధానంగా సెప్టెంబర్ 30, అక్టోబర్ ఒకటవ తేదీల్లో మద్యం కొనుగోళ్లు భారీగా పెరిగాయి. ఈ రెండు రోజుల్లో దాదాపు రూ.419 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. ఇందులో సెప్టెంబర్ 30వ తేదీన రూ. 333 కోట్ల మద్యాన్ని మందుబాబులు కొనుగోలు చేయగా, అక్టోబర్ 1వ తేదీన రూ. 86 కోట్ల మద్యం సేల్స్ జరిగాయి సాధారణ రోజులతో పోలిస్తే సెప్టెంబర్ 26 నుంచి మద్యం అమ్మకాలు రెట్టింపు అయ్యాయి అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా మద్యం అమ్మకాలతోపాటు మాంసం దుకాణాలు కూడా బంద్ కావడంతో మళ్లీ శుక్రవారం - మిగతా3లో



## త్వరలో ఆపరేషన్ సిందూర్ 2.0

- భారత ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది సంచలన వ్యాఖ్యలు
- ప్రపంచ మ్యాప్‌లో ఉండాలనుకుంటే ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే
- లేదంటే చరిత్ర నుంచి తుడిచిపెట్టుకోవాల్సి వస్తుంది జాగ్రత్త
- ఆపరేషన్ సిందూర్ 1.0 సమయంలో న్యూఢిల్లీ చూపిన సహనం ఇకపై పునరావృతం కాదు
- ఈసారి భారత్ పూర్తిగా సిద్ధంగా ఉంది
- పాకిస్తాన్ ప్రపంచ పటంలో ఉండాలా వద్దా అనే విషయాన్ని ఆలోచించేలా చర్యలు తీసుకుంటాం”

## పాకిస్థాన్ అణచివేత విధానమే ఈ అశాంతికి దారితీసింది



- పీవోకేలో పాక్ అరాచకం.. తొలిసారి స్పందించిన భారత్
- పీవోకేలో మానవహక్కుల ఉల్లంఘనపై దాయాదిని జవాబుదారీ చేయాలి”
- “పాక్ అణచివేత ధోరణితో పాటు ఆ ప్రాంతంలో వనరులను కొల్లగొట్టడమే ఈ అశాంతికి కారణమని మేం విశ్వసిస్తున్నాం”




## భారత్ అన్నింటినీ బలంగా ఎదుర్కొంటుంది

- ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యం
- హఠాత్తుగా వచ్చిపడే షాక్‌లను స్వీకరిస్తున్న భారత సామర్థ్యం బలంగా ఉంది
- ‘భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయి
- ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీస్తున్నాయి.

# ఒకే దెబ్బకు రెండు




## బీఆర్ఎస్ స్థానిక వ్యూహమిదే

- స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని తమను తెలంగాణలో ఎవరూ తుడిచిపెట్టడానికి ప్రయత్నించలేరన్న బలమైన సంకేతాలను ఇవ్వనుంది.
- ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలు పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి
- పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తు లేకుండా జరుగుతాయి
- అదే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు మాత్రం పార్టీ గుర్తుతోనే జరగనున్నాయి.
- పార్టీలో జరుగుతున్న పరిణామాలు కూడా ఫలితాలపై ప్రభావం చూపలేవన్నది జనానికి తెలియజేయాలని భావిస్తున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంతా తానే అయి లోకల్ ఎన్నికలను ఎదుర్కొనాలని నిర్ణయించారు

హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ తన సత్తాను చాటాలని యోచిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని తమను తెలంగాణలో ఎవరూ తుడిచిపెట్టడానికి ప్రయత్నించలేరన్న బలమైన సంకేతాలను ఇవ్వనుంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలు పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తు లేకుండా జరుగుతాయి. అదే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు మాత్రం పార్టీ గుర్తుతోనే జరగనున్నాయి. దీంతో పల్లె, పట్టణ ప్రాంతాల్లో పార్టీ పరపతి - మిగతా3లో



## భారత్‌తో దౌత్య బంధమే కాదు

- సాంస్కృతిక బంధం కూడా ఉంది
- రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్
- భారత్ వెలుపల ఆ దేశానికి చెందిన సినిమాలను నిరంతరం ప్రసారాలు చేస్తున్న ఏకైక దేశం బహుశా రష్యానే
- రెండు దేశాల మధ్య రాజకీయ, దౌత్య సంబంధాలు మాత్రమే గాక, సాంస్కృతిక, మానవీయ బంధం కూడా బలంగా ఉంది



## స్వగ్రామంలో దసరా వేడుకలు.. పాల్గొన్న సీఎం రేవంత్

- సాయంత్రం గ్రామంలోని దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.
- స్థానిక కట్టమైసమ్మ దేవాలయంలో ఆయన పూజలు చేశారు.

నాగర్ కర్నూల్

దసరా ఉత్సవాలను సీఎం రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. నాగర్ కర్నూలు - మిగతా3లో

## జైన సమాజం గరిష్ఠ స్థాయిలో ఎదగడానికి ఈ జీటో కనెక్ట్ వేదిక

- విద్య, వ్యాపార రంగాల్లో జైన సమాజం పాత్ర
- జీటో కనెక్ట్-2025 ఎగ్జిబిషన్.. ప్రారంభించిన కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్
- ప్రకృతి వనరులు సంక్షోభంలో ఉన్న ఈ రోజుల్లో జైన తత్వం నియంత్రణ మార్గాన్ని చూపిస్తుంది
- ఆధ్యాత్మికత, వ్యాపార రంగం, విద్య, సంస్కృతి కలిసి జైన సమాజం గరిష్ఠ స్థాయిలో ఎదగడానికి ఈ జీటో కనెక్ట్ వేదిక
- ప్రపంచానికి ప్రేరణగా వాణిజ్యం, సాంస్కృతిక భావం, ఆధ్యాత్మికత, సమాజ సేవ లక్ష్యాలను కలిపి రూపొందించిన ఒక సమగ్ర ఈవెంట్



హైదరాబాద్

విద్య, వ్యాపార రంగాల్లో జైన సమాజం పాత్రను కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రశంసించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జీటో) కనెక్ట్ 2025 ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ మూడు రోజులపాటు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ.. ప్రకృతి వనరులు సంక్షోభంలో ఉన్న ఈ రోజుల్లో - మిగతా3లో



## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి కడసారి నివాళులు

మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి సీఎం రేవంత్‌రెడ్డి నివాళి

సూర్యాపేట/ హైదరాబాద్

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారికి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పీఎస్ఆర్ సెంటర్ వద్ద పెద్ద సంఖ్యలో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కడసారి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి సేవలు ప్రజల మనసుల్లో శాశ్వతంగా నిలిచిపోతాయని, ఆయన ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేసిన నిజమైన ప్రజానాయకుడని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఆయన ఓ - మిగతా3లో

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ పోటీ

**సామాన్యుడు అస్త్రం వైరా:** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏన్కూర్ మండలంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) అభ్యర్థులు పోటీ చేస్తారని సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ పేర్కొన్నారు. ఏన్కూరు లో ముఖ్య కార్యకర్తల సమావేశం భానోత్ రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాగర్లమూడి రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఏన్కూర్ మండలంలో జడ్పీటీసీ తో పాటు బలమున్న అన్ని ఎంపీటీసీ స్థానాల్లో సీపీఐ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని తెలిపారు. కలిసొచ్చే పార్టీలతో పొత్తు అవగాహనతో ముందుకెళ్తామన్నారు. సీపీఐ పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని కోరారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) దేశంలో ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా డిసెంబర్ నెలలో ముగింపు ఉత్సవాలు ఖమ్మంలో జరుగుతాయని దానికి దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు పాల్గొంటున్నారని దాని జయప్రదానికి ఈ నెల 5 న ఖమ్మంలోని సన్నాహక సమావేశం యస్ ర్ గార్డెన్ లో జరుగుతుందని దానికి మండలంలో కౌన్సిల్,కార్యవర్గ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని



కోరారు. ఈ సమావేశంలో జిల్లా సమితి సభ్యులు తెప్పల సత్యం,అమరనేని వీరభద్రమ్, మండల కార్యవర్గ సభ్యులు బోగినబోయిన నాగేశ్వరావు, నల్లపటి నర్సింహ రావు, బనోత్ లక్ పతి, ఎల్లయ్య,తాళ్లూరి రమణ, మళ్ళెంపాటి కోటేశ్వర రావు, సొలం నాగరాజు,సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# అంబరానంటిన సింగరేణి దసరా సంబరాలు

ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్

**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** తేదీ:02.10.2025, దసరా ఉత్సవాల వేడుకల సందర్భంగా...మణుగూరు ఏరియా పీవీ కాలనీ, భద్రాద్రి స్టేడియంలో మణుగూరు ఏరియా ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ సౌజన్యంతో గురువారం రాత్రి దసరా మహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడింది. ఈ వేడుకల్లో భాగంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, సుమతి రామచందర్ దంపతులు ముందుగా వేంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో శమి పూజలో పాల్గొన్నారు. అనంతరం భద్రాద్రి స్టేడియంలో జరిగిన ప్రధాన వేడుకల్లో పాల్గొని ముందుగా ఏరియా సింగరేణి ముస్లిం ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన ఉచిత టీ, బిస్కట్ స్టాల్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ప్రసంగిస్తూ నేటి విజయదశమి వేడుకలు ఇంత ఘనంగా జరిగేందుకు సింగరేణి సంస్థతో పాటు చేయి చేయి కలిపి ఈ కార్యక్రమము ఇంత భారీ ఎత్తున నిర్వహించటానికి ప్రతి ఉద్యోగి తమ వేతనముల నుండి రూ.200/- నిధులు సమకూర్చిన మణుగూరు ఏరియా ఉద్యోగులకు, స్వచ్ఛందంగా విరాళాలు అందించిన అన్ని కార్మికుల సంఘాల నాయకులకు మరియు అధికారుల సంఘం సిఎంఓఏఐకు మరియు మణుగూరు ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ కి ఈ సందర్భంగా నా అభినందనలు. ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం నాయక్ ఐఆర్ఎస్, దిశానిర్దేశకత్వంలో మన సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిలో విద్యుత్ ఉత్పాదక రంగంలో దినదినాభివృద్ధి చెందుతుందని మనందరికీ ఎంతో గర్వకారణం అని తెలియజేశారు. అనంతరం రాష్ట్ర స్థాయి కళాకారులచే, స్థానిక కళాకారులు ప్రదర్శించిన నృత్య కళాప్రదర్శనలు ఆహుతాలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో ప్రధాన ఘట్టమైన బాణాసంచా విన్యాసాలు మరియు రామ లీలా (రావణ దహనం) కార్యక్రమ వేలాదిగా తరలి వచ్చిన సింగరేణియులను, వారి కుటుంబ సభ్యులను మరియు పురజనులను సంభ్రమాశ్చర్యాలకు గురి చేశాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం డి. శ్రీనివాస చారి, సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్, ప్రాజెక్ట్ అధికారి పికెఓసిటు పి.వీరభద్ర రావు, ఏరియా ఇంజినీర్ ఆర్.శ్రీనివాస్, ఏరియా రక్షణ అధికారి డి.వెంకట రావమారావు, డిజిఎం(వర్సనల్) ఎన్.రమేశ్, ఏఐటిఘయూసి బ్రాంచ్ సెక్రటరీ వై.రాంగోపాల్, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ వి.కృష్ణం రాజు, సిఎంఓఏఐ జనరల్ సెక్రటరీ వి.మధన్ నాయక్, డిజిఎం(సివిల్) జి.శివ ప్రసాద్, ఏరియా సెక్యూరిటి అధికారి కే.శ్రీనివాస్, డివై.ఎస్ఈ(సివిల్) డివిఎస్ఎన్




ప్రవీణ్, సీనియర్ పర్సనల్ అధికారులు అధికారులు సింగు శ్రీనివాస్ రావు, వి.రామేశ్వర రావు, డి.నరేశ్, సంక్షేమ అధికారిని సాయి శ్వేత, ఇతర అధికారులు, టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు, సిఐటి యూ బ్రాంచ్ సెక్రటరీ వి.వెంకట రత్నం, ఐఎఫ్టియూ బ్రాంచ్ సెక్రటరీ ఎస్డి.నాసర్ పాషా, బిఎంఎస్ నాయకులు, స్పోర్ట్స్ అసిస్టెంట్ సుపెర్వైసర్ జాన్ వెస్లీ, సేవ కార్యదర్శి షాకిర, ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు, సేవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఒడిశా నైనీ నుంచి తమిళనాడు జెన్ కో కు 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా

సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తో తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు చర్చలు

10 రోజుల్లో పూర్తి కానున్న ఇంధన సరఫరా ఒప్పందం

నైనీ బొగ్గు కు మొదటి వినియోగదారుగా తమిళనాడు



**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** సింగరేణి సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి తమిళనాడు పవర్ జనరేషన్ కార్పోరేషన్ కు బొగ్గును సరఫరా చేసేందుకు సర్వం సిద్ధమైంది. ఈ బ్లాక్ నుంచి ఏటా 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు తమిళనాడు జెన్ కో తో సింగరేణి సంస్థ మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం చేసుకోనుంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో తమిళనాడు పవర్ జనరేషన్ కార్పోరేషన్ ఎండీ ఎం.గోవిందరావు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ను కలిసి చర్చలు జరిపారు. తమిళనాడులోని తుత్తుకూడి జిల్లా ఉడింగిడిలో ఉన్న 1200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కోసం ప్రతీ ఏడాది 2.88 మిలియన్ టన్నుల జీ-11 బొగ్గు అవసరముందని తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు. సింగరేణి నుంచి ఈ బొగ్గును సరఫరా చేయాల్సిందిగా కోరారు. దీనిపై సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ స్పందిస్తూ... ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి ప్రారంభమైన నేపథ్యంలో రైలు, జల మార్గంలో సరఫరా చేసేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేయాల్సిందిగా నైనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో తమిళనాడు జెన్ కో తో మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా బొగ్గు రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. సింగరేణితో తమిళనాడు జెన్ కోకు ఉన్న దీర్ఘ కాలిక బంధాన్ని మరింత బలపరిచేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్, తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు. ఇప్పటికే సింగరేణి ద్వారా తమిళనాడు లోని నార్త్ చెన్నై విద్యుత్ ప్లాంట్ కు ప్రతీ ఏడాది 1.75 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా జరుగుతోంది. తాజాగా ఒడిశాలోని నైనీ ప్రాజెక్టు నుంచి ఏడాదికి 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు అంగీకారం కుదిరింది. ఈ నేపథ్యంలో నైనీ బొగ్గు కు మొదటి వినియోగదారుగా తమిళనాడు నిలవనుండటం విశేషం. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న, జీఎం( కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శం గాంధీజీ




**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** యువతకు ఆదర్శప్రాయుడు మహాత్మా గాంధీజీ అని ఆర్ ఎఫ్ సి ఎల్ లోని శ్రీ చైతన్య పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఉత్యం సంతోష్ అన్నారు. మహాత్మా గాంధీజీ పుట్టినరోజు పురస్కరించుకొని నేషనల్ యూత్ ప్రాజెక్టు రాష్ట్ర కన్వీనర్ యాదవ రాజు ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన చౌరస్తాలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నమస్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు కోటి రేకుల వెలుగుపూలు అవుతాయని, మన భరత భూమిపై పుట్టిన ఆణిముత్యం, దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని, శాంతి, సత్యం,అహింస వీటిని ఆయుధాలుగా చేసుకొని ప్రార్ధన, అభ్యర్ధన నిరసనలో స్వాతంత్ర్య ఉద్యమాన్ని పరుగులు పెట్టించారని కొనియాడారు. భారతీయులను తన వెంట నడిపించిన ఘనుడు గాంధీజీ అని సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం మొదలు ఉద్యమాలతో బ్రిటిష్ వారితో పోరాటం కొనసాగించారని, భారతస్వాతంత్ర్య పోరాటం చివరికి రక్తపాతం లేకుండా ముగిసిందంటే మహాత్మా గాంధీ చొరవతోనే అని అన్నారు. 150 దేశాలకు పైగా దేశాలలో గాంధీజీ ఫోటో కలిగిన పోస్టర్ స్టాంపులను వాడుతున్నారని, ఆయన చూపిన బాటలో నడవటం మనం ఆయనకిచ్చే అసలైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ నారాయణ, లక్ష్మణ్ ,శంకరలింగం, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఊరేగింపు



**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని :** దుర్గాదేవి శరన్నవరాత్రులు సందర్భంగా ఇందారంలోని ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో మండప పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శరన్నవరాత్రి పూర్తి చేసుకున్న సందర్భంగా అమ్మవారిని నిమజ్జనం చేసేందుకు ఊరేగింపుగా అమ్మవారి భక్తులు ఆటపాటలతో తరలించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘురాం రెడ్డి కృషితో..భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరు



**సామాన్యుడి అస్త్రం వైరా :** పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు ఆవశ్యకత ఎంతో ఉందని.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్ లో చర్చించి, మంజూరు చేయాల్సిందిగా.. గతంలో కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేయడంతో..తాజాగా కేంద్రం స్పందించి మంజూరు చేసింది. కొత్తగా తెలంగాణ రాష్ట్రానికి.. నాలుగు కేటాయించగా.. అందులో ఒకటి భద్రాద్రి జిల్లాకు దక్కింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలప్పుడు.. ఆదివాసీ బిడ్డల విద్యాభివృద్ధి కోసం కేంద్రం చొరవ చూపాల్సిన అవసరం ఉందని.. ఈ మేరకు ముందుకు రావాలని కోరగా చేసిన అభ్యర్థనలు ఫలించాయి. ఎంపీ రఘురాంరెడ్డి చూపిన చొరవ, ప్రత్యేక శ్రద్ధతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరవడం పట్ల.. కాంగ్రెస్ పార్టీ నాయకులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసీ నేతలు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ.. ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

## జమ్మి పూజలో డిసిపి రాజమహేంద్ర నాయక్



**సామాన్యుడి అస్త్రం జనగామ :** డిసిపి రాజమహేంద్ర నాయక్ గారిచే శమీ పూజ కార్యక్రమం జనగామ జిల్లా కేంద్రంలోని. స్థానిక గుండ్ల గడ్డ కాలనీలోని. శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో. శ్రీ దుర్గా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా. అక్టోబర్ - 2 -2025 గురువారం రోజున మధ్యాహ్నం 12.25 నిమిషములకి డిసిపి రాజమహేంద్ర నాయక్ చే శమీ పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పూజా కార్యక్రమం అనంతరం ఆలయ కమిటీ తరపున దేవాలయ అర్చకులు శ్రీ గంగు సామామూర్తి శర్మ గారిచే పట్టు వస్త్రాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ, శ్రీ ఉమామహేశ్వర దేవాలయం నా సొంత గుడిగా భావిస్తున్నాను అని, అందరికీ జమ్మి పత్రి ఇచ్చి, ఆదరణ, ఆప్యాయతతో దసరా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## విజయదశమి సందర్భంగా జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన ధనలక్ష్మి శ్రీకాంత్



**సామాన్యుడి అస్త్రం జనగామ :** ఈరోజు జనగామ అభివృద్ధి ప్రదాత శాసన సభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి విజయ దశిమి (దసరా) శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు తీసుకున్న జివన్ గ్రీన్ హెూప్ సొసైటీ చైర్మన్ దుసరి్మ శ్రీకాంత్

# తుపాను బీభత్సం గిరిజనుడి ఇల్లు కూలిన ఘటన





## ప్రాణాపాయం తప్పినా ఆస్తి నష్టం తీవ్రం ప్రభుత్వం సహాయం కోరుతున్న బాధితుడు

**సామాన్యుడి అస్త్రం అల్లూరి సీతారామరాజు :** హుకుంపేట మండలం, మఠం పంచాయతీ పరిధిలోని మఠం కొత్తూరు గ్రామంలో గురువారం రాత్రి జరిగిన తుపాను విరుచుకుపడి గ్రామ ప్రజలను భయాందోళనకు గురి చేసింది. ఈ క్రమంలో గ్రామానికి చెందిన గిరిజనుడు, పిసా కమిటీ ఉపాధ్యక్షుడు వంతాల ఈశ్వర్ రావు (తండ్రి, బాబు రావు) ఇల్లు రాత్రి 9 గంటల సమయంలో కూలిపోయింది. అదృష్టవశాత్తూ కుటుంబ సభ్యులు ఆ సమయంలో మెలకువగా ఉండటంతో ప్రాణాపాయం తప్పింది. అయితే, ఇంట్లోని టెలివిజన్, గృహోపకరణాలు సహా పలు సామాగ్రి ధ్వంసమై గణనీయమైన ఆర్థిక నష్టం వాటిల్లిందని బాధితుడు ఈశ్వర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై మఠం పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి, వీఆర్ఓ సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. తుపాను ప్రభావంతో జరిగిన నష్టాన్ని వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, బాధిత కుటుంబానికి తగిన నష్టపరిహారం, సహాయం అందించాలనీ కోరారు. గ్రామస్థులు కూడా ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తూ, సహజ విపత్తుల వల్ల ఇల్లు కోల్పోయిన పేద గిరిజన కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రాణాలు సురక్షితంగా ఉండడం ఓ తృప్తి అయినప్పటికీ, ఆస్తి నష్టం బాధిత కుటుంబాన్ని కుంగదీస్తోంది. తుపాను దాటికి ఇల్లు కోల్పోయిన ఈశ్వర్ రావు వంటి బాధితులకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆశ కార్యకర్తల నియామకాల్లో అవకతవకలు..

## వారసత్వ నియామకాలతో న్యాయం ఎక్కడ..?

### జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి వినతి

**సామాన్యుడి అస్త్రం అల్లూరి సీతారామరాజు :** ఆశ కార్యకర్తల నియామకాల్లో పారదర్శకత లోపించిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల జిల్లాలో 124 ఆశ కార్యకర్త పోస్టుల కోసం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఇంటర్వ్యూలు నిర్వహించగా, అర్హత సాధించిన అభ్యర్థులకు కాకుండా అనర్హులను ఎంపిక చేశారని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ు "ఆశా పోస్టుల్లో అత్త పదవి విరమణ చేసిన తర్వాత కోడళ్లకు ఉద్యోగం కట్టబెట్టి, అర్హులైన అభ్యర్థులను పక్కన పెట్టడం చాలా అన్యాయం. నోటిఫికేషన్ జారీ చేసినా, నియామకాలు వారసత్వంగా మారుతున్నాయి. అర్హతలు, విద్యార్హతలు పక్కన పెట్టి అవకతవకలకు పాల్పడుతున్నారు. అధికారులు మళ్లీ ఇంటర్వ్యూలు నిర్వహించి, సర్టిఫికెట్ల పరిశీలన చేసి నిజమైన అర్హులకు ఉద్యోగాలు కల్పించాలి" అని డిమాండ్ చేశారు. జీకే వీధి మండలం సీలేరు, అనంతగిరి మండలం దంసరాయి, లంగుపర్తి, అరకు వేలి మండలం సుంకరమెట్ట వంటి చోట్ల జరిగిన నియామకాల్లో అన్యాయం జరిగిన ఉదాహరణలను ఆయన ప్రస్తావించారు. అర్హత సాధించిన మహిళలను పక్కనబెట్టి, ఇంటర్వ్యూలో సమాధానం చెప్పలేని అభ్యర్థులకు పోస్టులు ఇవ్వడం విచారకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జి. లక్ష్మి, బోయిన గంగమ్మ, అగతంబిడి జయలక్ష్మి, రంజుల, శెట్టి రాజు, మువ్వల లక్ష్మణరావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొని, "ఆశా నియామకాల్లో అవకతవకలు ఆపాలని, అర్హత ఉన్న అభ్యర్థులకు న్యాయం జరగాలని" విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఈ ఆరోపణలపై స్పందించి, మళ్లీ పారదర్శకంగా రిక్రూట్మెంట్ చేపడతారా అన్నది ఆసక్తికరంగా మారింది.




# బడుగువానిలంకలో మళ్లీ మొదలైన నదీ కోత

## గ్రోయిన్స్ కు గండి పడింది

## అక్టోబరులోనూ వెంటాడుతున్న వరదలు

**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** ఎప్పుడు వరదలు వచ్చినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం బడుగువానిలంక గ్రామం పైనే ప్రధానంగా ప్రభావం చూపుతుంది. ఇక్కడ శ్రేష్టమైన లంక భూములు నదీ గర్భంలో కలిసిపోతుంటాయి. ఇప్పటివరకు అలా నదిలో కొట్టుకుపోయిన భూములు ఈ ఒక్క గ్రామంలోనే సుమారు 800 ఎకరాలు ఉన్నాయంటే ఆశ్చర్యం కలగక మానదు. అయితే వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2006లో ఈ గ్రామంలో నదీకోత అధికంగా ఉండే చోట గ్రోయన్స్(నీటి వేగాన్ని అడ్డుకునేది), రివిట్మెంట్ నిర్మించారు. అప్పటినుంచి ఆ ప్రాంతంలో నది కోత తగ్గింది. అయితే ఈ రివిట్మెంటు లేని ప్రాంతాల్లో కోతకు గురవుతుంది. దీంతో రెండేళ్ళ క్రితం రిలయన్స్ గ్యాస్ పైపు లైన్ సంస్థ వారు సుమారు రూ 42 కోట్లతో మరి కొంతమేర రీవిట్మెంట్ పనులు చేపట్టారు. అయితే గత మూడు రోజులుగా ఈ కొత్త పాత రివెట్మెంట్లు మధ్యన కోత మొదలైంది. పాత రెవిట్మెంట్ కు గండిపడి పొలాల్లోకి చొచ్చుకు పోతుంది. బర్మా సొసైటీ(రెడ్లు లంక) కు చెందిన రెండు చోట్ల ఇప్పుడు నదీ కోత విపరీతంగా ఉంది. కేవలం ఈ మూడు రోజుల వ్యవధిలోనే అరటి,దొండ, గులాబీ వంటి పంటలతో ఉన్న ఈ భూములు కళ్ళముందే కొట్టిపోతుంటే రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా కొనసాగితే లంక భూములు తర్వాత జిరాయితీ భూములతో పాటు బడుగువానిలంక గ్రామానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. అందుకనే వరద తగ్గుముఖం పట్టిన తర్వాత ఈ ప్రదేశంలో మళ్లీ రివిట్మెంట్ పనులు చేపట్టాలని రైతులు,గ్రామస్థులు కోరుతున్నారు. ఈ ఏడాది అక్టోబర్ మొదటివారంలో కూడా వరదలు కొనసాగడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎందుకంటే జూలైలో ప్రారంభమయ్యే వరద నీరు సెప్టెంబర్ మూడో వారానికి పూర్తిగా తగ్గుముఖ పడుతుంది. ఒక్కొక్క సందర్భంలో నీరు తెల్లబడిపోవడం కూడా జరుగుతుంది. కాని ఈ ఏడాది మూడవ ప్రమాద స్థాయికి వరద నీరు చేరుకోలేదు కాని ఒకటి,రెండు ప్రమాద హెచ్చరికల స్థాయిలోనే రోజులు తరబడి ఉండిపోయింది.శుక్రవారం కూడా ధవళేశ్వరం బ్యారేజి వద్ద 11.50 అడుగుల నీటిమట్టం ఉంది. తొమ్మిది లక్షల 41 వెల 775 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి వదిలి పెట్టారు.ఈ ఏడాది సరాసరిన రోజుకు ఎనిమిది లక్షల క్యూసెక్కుల నీటిని ఆగష్టు మూడవ వారం నుండి ఇప్పటి వరకూ సముద్రంలోకి వదిలిపెడుతూనే ఉన్నారు. ఇలా ఇన్ని రోజులు పాటు నిండు గోదావరి ప్రవహించిన సందర్భాలు చాలా అరుదుగా ఉన్నాయని చెప్పవచ్చు. అందుకునే ఈ రివెట్మెంట్ వద్ద ఊబ ఏర్పడి గండి కొట్టేసి ఉంటుందని రైతులు వాపోతున్నారు.



## జనగామ గుండ్లగడ్డ కిష్ట బావి శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం



**సామాన్యుడి అస్త్రం జనగామ :** దుర్గామాతకు ప్రత్యేక పూజలు జనగాం పట్టణంలోని గుండ్లగడ్డ కిష్టభావి 28 వవార్డ్ లో గల శ్రీ లక్ష్మీగణపతి ఆలయం వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. భాగంగా గత 11 సంవత్సరాలుగా శ్రీ దుర్గా మాత అమ్మవారిని నెలకొల్పి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నారు. మరియు ప్రతిరోజు ధూప, దీప నైవేద్యాలతో అన్నప్రసాద కార్యక్రమాలతో ప్రతిరోజు ఎంతో సందడిగా ఉంటుంది. విజయదశమి సందర్భంగా శ్రీ దుర్గామాత వారు శ్రీ రాజరాజేశ్వరి దేవి అవతారంలో కొలువై ఉన్నందున శ్రీకృష్ణమాచార్యుల గారి ఆధ్వర్యంలో నవరాత్రుల పూజలు ఘనంగా జరుపుకున్నారు. ఇక్కడ కొలిచిన వారికి కొంగు బంగారమై వరాలిచ్చే తల్లి శ్రీ దుర్గమ్మ తల్లి అని భక్తుల అపార నమ్మకం. అందువల్ల ఇక్కడ ప్రతి సంవత్సరం భక్తుల రద్దీ పెరుగుతూ వస్తుంది. కోరిన కోరికలు తీరిన వారు మరో సంవత్సరం వచ్చి వారి మొక్కలు చెల్లించుకొని అన్న,ప్రసాదాలు తీసుకొని వెళ్తున్నారు.సందర్భంగా విజయదశమి రోజున అమ్మవారికి ప్రత్యేక పూజల్లో వార్డ్ ప్రముఖులు,ప్రజలు, యువతి,యువకులు ఆసక్తిగా పాల్గొన్నారు.

## ఆర్వో ప్లాంట్ పునఃప్రారంభం..



**సామాన్యుడు అస్త్రం కోనసీమ :** గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన మినరల్ వాటర్ అందించే లక్ష్యంతో ఆర్వో ప్లాంట్ ను పునఃప్రారంభించినట్లు సర్పంచ్ కట్టా శ్రీనివాస్ తెలియజేశారు. ఆయన ఆధ్వర్యంలో ఇటీవల మండలంలోని జొన్నాడ గ్రామంలో చెరువుగట్టు వద్ద ఉన్న ఆర్వో ప్లాంట్ కు కట్టా రామకృష్ణ లక్ష్మి దంపతుల సహకారంతో రూ. 2.50 లక్షల వ్యయంతో నూతన ప్లాంట్ ఏర్పాటు చేసి వినియోగానికి సిద్ధం చేశారు. ఈ మేరకు గ్రామ నాయకులుతో కలిసి నూతనముగా లక్ష్మి రామకృష్ణ మినరల్ వాటర్ అనే పేరుతో ఆర్వో వాటర్ ప్లాంట్ ను పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రజలు ఈ ఆర్వో ప్లాంట్ల నుంచి గతంలో కేవలం 5 రూపాయిలు చెల్లించి క్యాన్లలో స్వచ్ఛమైన మంచినీరు తీసుకు వెళ్లేవారని, సాంకేతిక మరమ్మత్తులు కారణంగా ఈ ఆర్వో ప్లాంట్ల మినరల్ వాటర్ సరఫరా నిలిచిపోయిందని, ప్రస్తుతం గతంలో మాదిరిగానే వాటర్ ప్లాంట్ నిర్వహణ నిమిత్తం క్యాన్ కు 5 రూపాయలు చెల్లించి స్వచ్ఛమైన మంచినీటిని గ్రామీణ ప్రజలు తీసుకువెళ్లొచ్చని ఆయన తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## జనసేన పార్టీలో కీలక మార్పులు- నాగబాబు పదవి రామ్ తాళ్లూరికి

**విజయవాడ**

జనసేన పార్టీ వ్యవహారాలను చూసే బాధ్యతలను రామ్ తాళ్లూరి కి అప్పగిస్తూ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నిర్ణయం తీసుకున్నారు. రామ్ తాళ్లూరి ఇక నుంచి పార్టీ సంస్థాగత అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాన కార్యదర్శి హోదాలో నిర్వహిస్తారని పవన్ కల్యాణ్ ప్రకటించారు. జనసేన పార్టీలో ప్రస్తుత ప్రధాన కార్యదర్శిగా రామ్ తాళ్లూరిని నియమించినట్లు అయింది. ఆయన పార్టీ అంతర్గత అంశాలను చూసుకుంటారని ప్రకటించారు. ఇప్పటి వరకూ ప్రధాన కార్యదర్శిగా నాగబాబు చూస్తున్న వ్యవహారాలు మొత్తం ఇక నుంచి రామ్ తాళ్లూరి చూస్తారు. ఇప్పటికే జనసేన పార్టీ ఐటీ విభాగాన్ని రామ్ తాళ్లూరినే చూసుకుంటున్నారు. నాగబాబు బాధ్యతలు కూడా ఆయనకే ఇస్తూ పవన్ నిర్ణయం తీసుకున్నారు. జనసేన పార్టీ స్థాపించినప్పటి నుండి ఆయన కలసి పని చేస్తున్నారు. తన నియామకంపై రామ్ తాళ్లూరి సంతోషం వ్యక్తం చేశారు. పవన్ ను మొదటిసారి కలిసిన రోజు నుంచి అదే ఉత్సాహం, ప్రజల కోసం అంకితభావం కొనసాగుతోందన్నారు. పార్టీ వ్యవహారాల కోసం నాగబాబు ఎక్కువ సమయం కేటాయించలేకపోవడం .. ఎమ్మెల్సీగా ఎన్నిక కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా జనసేన వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణలో జనసేన పార్టీ విస్తరణించాలని పవన్ కల్యాణ్ ఆలోచిస్తున్నారు. ఈ నియామకం అందుకు ఉపయోగపడుతుందని అనుకుంటున్నారు. రామ్ తాళ్లూరి ఖమ్మంజిల్లాకు చెందిన ఎన్నారై. సినిమాలు కూడా నిర్మించారు. పవన్ కల్యాణ్‌కు అత్యంత సన్నిహితులుగా గుర్తింపు పొందారు. రామ్ తాళ్లూరి అమెరికాలో లీడ్ ఐటీ కార్ప్ , ఫ్లై జోన్ ట్రాంపోలిన్ పార్క్, రామ్ ఇన్నోవేషన్స్ (రియల్ ఎస్టేట్) వంటి వ్యాపారాలను నడుపుతున్నారు. సినిమా రంగంలో రాఖీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సినిమాలు నిర్మించారు.

పిఠాపురం జనసేనలో మర్రెడ్డి శ్రీనివాసరావు మార్పు తప్పదా?

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తోన్న పిఠాపురం నియోజకవర్గంలో జనసేన ఇంచార్జ్ ఎవ్వరు అనేదానిపై పెద్ద డౌట్ వ్యక్తం అవుతోంది.. ఎందుకంటే పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్‌గా వ్యవహరిస్తోన్న మర్రెడ్డి శ్రీనివాసరావును ఆ బాధ్యతల నుంచి తప్పిస్తున్నారన్న ప్రచారం స్థానికంగా జోరుగా సాగడమే దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.. స్థానికంగా ఆయనపై పార్టీలో ఉన్న అసంతృప్తే ఆయన పెద్దగా చురుగ్గా ఉండడం లేదన్న వాదన కూడా వినిపిస్తోంది.. అయితే ఆయనకు పార్టీ అధినేత నుంచి పుష్కలంగా ఆశీస్సులు ఉండడం, ఆయనపై అధిష్టానానికి సానుకూలత ఉండడంతో ఆయన ముందుండి పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.. అయితే గత కొంత కాలంగా ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్‌పై వస్తున్న పుకార్ల ఈనేపథ్యంలోనే ఇటీవల నియోజకవర్గంలో పర్యటించిన జనసేన ముఖ్యనేత, ఎమ్మెల్సీ హరిప్రసాద్ విలేకరులు అడిగిన ప్రశ్నకు షాకింగ్ సమాధానం ఇచ్చారు. పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీలో ముందునుంచి అన్నీతామే వ్యవహరించిన వారిని పక్కన పెట్టారని, కొత్తగా వైసీపీలో నుంచి, ఇతర పార్టీల్లో నుంచి వచ్చిన వారిని పార్టీలో ప్రాముఖ్యత ఇస్తున్నారని ముందునుంచి కొంత మందిలో తీవ్ర అసంతృప్తి కనిపిస్తోంది. ఇది నియోజకవర్గంలో పలు సందర్భాల్లో బట్టబయల?ంది.. ఇది చేబ్రోలు సీతారామాలయంలోని జే గంట విషయంలో బయటపడింది. అయితే ఇటువంటి సందర్భాల్లో మంత్రి నాదెండ్ల మనోహర్, లేక ఎమ్మెల్సీ హరిప్రసాద్ ఇలా ఎవరో ఒక నేతలు వచ్చి సర్ది చెప్పడం పరిపాటిగా మారింది..ఇక్కడ విషయాలన్నీ జనసేనాని దృష్టికి వెళ్లడం లేదని, తమ గోడు ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియడం లేదని చాలా మంది జనసేన పార్టీ నేతలే లోలోన మధనపడిన పరిస్థితులున్నాయని విశ్వసనీయంగా తెలుస్తోంది..దీనికి తోడు నియోజకవర్గ ఇంచార్జ్ స్థానికంగా లేకపోవడం, ఆయన ఏదైనా సమావేశాలుంటేనే హాజరయ్యే పరిస్థితి ఉండడం తమ ఇబ్బందులను ఎవ్వరికి చెప్పుకోవాలో అర్థంకాని పరిస్థితిని ఎదుర్కొంటున్నామని జనసేన నేతలు వాపోయిన పరిస్థితి కూడా


## సంపాదకీయం

# జీవవైవిధ్యంతోనే మానవ మనుగడ

పాతరాతి యుగం నుంచి నేటి వరకు కూడా ప్రపంచ మానవాళి ఆహారం, ఔషధాలు, గృహనిర్మాణం, ఇంధనం, వస్త్రాల కోసం వనాలపై లేదా అటవీ వృక్ష జంతుజాలాలపై ఆధారపడి ఉంటున్నాడు. ప్రకృతి సహజ అందాల విందులు ఆరబోస్తున్న అటవీ సంపద పర్యావరణ వ్యవస్థను కాపాడడం జరుగుతున్నప్పటికీ మానవ తప్పిదాలతో జంతువుల సంఖ్య తగ్గడం, జీవ వైవిధ్యానికి విఘాతం కలగడం జరుగుతున్నది. అన్ని రకాల వృక్ష జంతు జాతులతో మనిషి కలిసి స్నేహంగా జీవితాలను గడపని యెడల రాబోయే తరాలు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. జంతు సంక్షేమ సమతుల్యత దెబ్బతినకుండా వాటిని రక్షించుకుంటూ, జీవవైవిధ్యానికి పట్టం కట్టవలసిన సమయం ఆసన్నమైనది. భూమిపై సహజంగా జీవితాలను గడుపుతున్న అనేక రకాల జీవరాసులను పరిరక్షించుకోని యెడల పలు జాతులు అంతరించే ప్రమాదంతో పాటు మానవ ఉనికి కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని అందరం తెలుసుకోవాలి. మన పిల్లలకు అపార సంపదలను సంపాదించిపెట్టినప్పటికీ తాగడానికి చుక్క శుద్ధ నీరు, పోల్చడానికి పరిశుద్ధ గాలి లేనపుడు మనిషి వద్ద ఎన్ని ఉన్నా నిరర్ధకమే అవుతాయని తెలుసుకోవాలి. పర్యావరణ వ్యవస్థను కాపాడడం, జీవ వైవిధ్యాలను సంరక్షించడం, సహజ ప్రక్రియలను నియంత్రించడం, మానవ జాతికి కనీస అవసరాలు తీర్చడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరడానికి వన్యప్రాణులు అమూల్య సేవలను అందిస్తున్నాయి. మనిషి అడక ముందే తనకు కావలసిన కనీస అవసరాలైన కూడు, గూడ, గుడ్డను ఇస్తున్న జంతువుల పరిరక్షణ అవసరాలను ప్రజల్లో ఏకరువు పెట్టడానికి, హెచ్చరికలు చేయడానికి "సెయింట్ ఫ్రాన్సిస్ ఆఫ్ అస్సిసీ ఫీస్ట్ డే" రోజు ప్రతి ఏట 04 అక్టోబర్ "ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవం లేదా వరల్డ్ ఆనిమల్ వెల్ఫేర్ డే" నిర్వహించడం జరుగుతున్నది. అడవుల్లో దాదాపు 60,000 వృక్ష జాతులు, 80 శాంతం ఉభయచర జాతులు, 75 శాతం పక్షి జాతులు ప్రపంచవ్యాప్త 1.6 మిలియన్ల ప్రజలకు నేరుగా నిత్యావసరాలను తీర్చుతున్నాయి. నేటి జీవజాతుల్లో దాదాపు ఒక్క మిలియన్ వరకు అంతరించే అంచున ఉన్నాయని భయంకర వాస్తవమే నిజమైతే మానవ శాంతియుత జీవనం బుగ్గిపాలు కావడం తప్పనిసరి. భూమిని, భూగ్రహంపై సహజంగా జీవిస్తున్న జీవరాశులను కాపాడకపోవడం మన కనీస కర్తవ్యం అని తెలుపులతో పాటు జీవవైవిధ్య పరిరక్షణకు అవసర నిధులు కూడా సహకరించడం ప్రధాన అంశమని ఐరాస పేర్కొంటున్నది. ప్రపంచ సగం జిడిపీ ప్రకృతి సంపద మీదనే ఆధారపడి ఉంటున్నది. జీవవైవిధ్య పరిరక్షణకు లేవదా పునర్నిర్మాణానికి ప్రతి ఏట 143 బిలియన్ల డాలర్ల నిధులను ప్రపంచ దేశాలు అందిస్తున్నాయని, ఈ సత్కార్య నిర్వహణకు 824 బిలియన్ డాలర్లు అవసరం అవుతాయని, కనీసం ఏడాదికి 500 బిలియన్ డాలర్లు అయినా ప్రపంచ దేశాలు వెచ్చించాలని ఐరాస ప్రధాన కార్యదర్శి పేర్కొనడం విశేషం. "ఇంటర్నేషన్ ట్రేడ్ ఇన్ ఎండేంజర్డ్ స్పీసీస్ ఆఫ్ వైల్డ్ ఫానా అండ్ ఫ్లోరా" అనే సంస్థ 50వ వర్షికోత్సవం సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో జంతు సంక్షేమ కార్యాలు పటిష్ట పథకాలతో నడవాలి. ప్రపంచ జంతు సంక్షేమ దినం–2025 ఇతివృత్తంగా "జంతు సంరక్షణతో భూగృహ పరిరక్షణ (సేవ్ ఆనిమల్స్, సేవ్ ది ప్లానెట్)" అనబడే అంశాన్ని తీసుకున్నారు. ప్రపంచ మానవాళి ఆయురారోగ్యాలకు జీవవైవిధ్యంతో పాటు పర్యావరణ వ్యవస్థల సమతుల్యత అవసరం అవుతాయని, వీటి సాధనకు అవసరమైన ఆర్థిక నిధులు అందించారని ప్రపంచ దేశాలను, ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలను కోరడం జరుగుతున్నది. ప్రపంచ జంతు సంక్షేమ దినం వేదికగా ప్రజలకు అవగాహన కల్పించడం, వన్యప్రాణులను కాపాడే సంస్థలు లేదా వ్యక్తులను గుర్తించడం, ఆర్థిక నిధుల సేకరణ, ప్రభుత్వాల చొరవ, ప్రజల సహకారం, ఎన్జీవోల చొరవ లాంటి వి నిర్వహిస్తేనే వన్యప్రాణుల పరిరక్షణ ఆవశ్యతకతను వివరించే కార్యశాలలు, సెమినార్లు, ఆన్‌లైన్ లేదా ఆఫ్–లైన్ అవగాహనలు, నిధుల సేకరణ కార్యక్రమాలు, ప్రపంచ దేశాల సమన్వయ సహకారాలు, విజ్ఞాన వితరణలు లాంటివి నిర్వహించడం మంచిది. పర్యావరణ సమతుల్యతకు గొడుగు పట్టడం, జీవవైవిధ్యానికి ఊపిరులూదడం, సహజ అందాలను ఆస్వాదిస్తూ కాపాడుకోవడం లాంటివి నిరంతరం కొనసాగాలి. జీవవైవిధ్య పరిరక్షణతో ఆహార భద్రత, ఔషధాల లభ్యత, శుద్ధ జలాలు/పీల్చే గాలులు, వాతావరణ సానుకూల మార్పులు సమకూరుతాయి. ఈ విషయాలను నేటి మనిషి పెడచెవిన పెట్టి విధ్వంసానికి పాలుపడితే రేపటి తరం మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, మనం కూర్చున్నా కొమ్మను మనమే నరుక్కోవద్దని గుణపాఠం నేర్చుకోవడంతో పాటు జీవవైవిధ్య దీపం ఉండగానే భూగృహాన్ని లేదా ఇల్లును చక్కదిద్దుకుందాం.

# వామపక్ష భావజాలానికి ప్రతీక


తెలుగు సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసుకున్న నిర్మాతగా, సామాజిక చైతన్యం కలిగిన ఆలోచనాపరుడిగా, వామపక్ష భావజాలానికి ప్రతినిధిగా నిలిచిన అరుదైన వ్యక్తి తమ్మారెడ్డి గోపాల కృష్ణమూర్తి. 1920 అక్టోబరు 4న కృష్ణా జిల్లా ముదినేపల్లి మండలం చినపాలపర్రులో తమ్మారెడ్డి వెంకటాద్రి, సౌభాగ్యమ్మ దంపతులకు జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే సామాజిక అసమానతలు, అన్యాయాలు తనను కలచివేసేవి. స్వాతంత్ర్యోద్యమం, కమ్యూనిస్టు ఉద్యమాలు, ప్రజా సాహిత్యం, అభ్యుదయ భావజాలం ఆయన వ్యక్తిత్వాన్ని మలిచాయి. గోరా ప్రభావంతో మత మౌఢ్యాలపై విమర్శనాత్మక దృక్పథం పెంచుకున్న ఆయన మాలపల్లిలో సహపంక్తి భోజనాలు చేసి సామాజిక సమానత్వానికి బహిరంగ మద్దతు తెలిపాడు. విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు పార్టీలో చేరి, స్వతంత్ర భారత్ పత్రిక వ్రాత. ప్రతులను గ్రామాల గుండా సర్క్యులేట్ చేస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించారు. ప్రజానాట్య మండలి కార్యక్రమాలకు సైతం ఆయన విశేష మద్దతు అందించారు. ఆయన జీవనంలో ఒక విశేషం వితంతు వివాహం. ఆ కాలంలో సామాజికంగా వివాదాస్పదంగా భావించిన వితంతు వివాహాన్ని స్వయంగా 1945లో కృష్ణవేణిని వివాహం చేసుకోవడం ద్వారా సమాజానికి కొత్త మార్గాన్ని చూపారు. ఆయనకు ఇద్దరు కుమారులు %–% సినీ నిర్మాత, దర్శకుడిగా పేరు గాంచిన తమ్మారెడ్డి భరద్వాజ్, మరో కుమారుడు లెనిన్ బాబు దర్శకుడిగా నాలుగు చిత్రాలు తెరకెక్కించారు. జీవితాంతం ఎవరికీ భారమవ్వకూడదని భావించిన ఆయన చివరి రోజులు వృద్ధాశ్రమంలో గడిపి, 2013 సెప్టెంబరు 16న హైదరాబాద్‌లో కన్నుమూశారు. సినీరంగంలో ఆయన ప్రవేశం మద్రాసులో సినీ కళాకారుల పిల్లలకు ట్యూషన్ టీచర్‌గా పనిచేసిన కాలం నుంచే ఆరంభమైంది. తరువాత ప్రొడక్షన్ విభాగంలో అడుగుపెట్టి తాతినేని ప్రకాశరావు దర్శకత్వంలో రూపొందిన 'పల్లెటూరు' (1952) తొలి చిత్రం కాగా, 'రోజులు మారాయి' (1955) వంటి చిత్రాల్లోనూ ప్రొడక్షన్



ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు. సారథి సంస్థలో చీఫ్ ఎగ్జిక్యూటివ్, జనరల్ మేనేజర్ పదవుల్లో పనిచేస్తూ అనేక చిత్రాల నిర్మాణంలో పాలుపంచు కున్నారు. సారథి స్టూడియో ఏర్పాటుకు ఆయన కీలక పాత్ర పోషించారు. సారథినే తన విశ్వ విద్యాలయంగా భావించిన ఆయన, 'ఏరువాక సాగారో' పాటకు వహీదా రెహమాన్‌ను తెరపైకి తీసుకురావడం ద్వారా తన దూరదృష్టిని ప్రదర్శించారు. 1962లో రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్ పేరుతో స్వంత నిర్మాణ సంస్థను స్థాపించిన ఆయన, రెండు దశాబ్దాల కాలంలో లక్షాధికారి (1963), జమీందార్ (1966), బంగారు గాజులు (1968), ధర్మాదాత (1970), సిసింద్రీ చిట్టిబాబు (1971), దత్తపుత్రుడు (1972), డాక్టర్ బాబు (1973), చిన్ననాటి కలలు (1975), అమ్మ నాన్న (1976), లవ్ మ్యారేజ్ (1978), ఇద్దరు కొడుకులు (1982) వంటి పలు ప్రఖ్యాత చిత్రాలను నిర్మించారు. తెలుగు, తమిళ సినీ తారలతో ఆయన చేసిన చిత్రాలు కళాత్మకత, సామాజిక చైతన్యం కలగలిపినవిగా నిలిచాయి. జూబ్లీహిల్స్‌లో ఫిల్మ్‌నగర్ స్థాపనలో ఆయన ముందుండి కృషి చేశారు. నంది అవార్డుల కమిటీలో సభ్యుడిగానూ, ఛైర్మన్‌గానూ వ్యవహరించి, చిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థలోనూ సేవలందించారు. సినిమాను వాణిజ్య ప్రయోజనాలకే పరిమితం చేయకుండా, సమాజ మార్పుకు దోహదపడే సాధనంగా వాడాలని ఆయన విశ్వసించారు. అందుకే ఆయన నిర్మాణాల్లో ప్రజా సమస్యలు, సమానత్వ భావజాలం, వామపక్ష ఆలోచనలు ప్రతిబింబించాయి. మూఢనమ్మకాలు, మతాంధత, కులవివక్షలను ఆయన చిత్రాల ద్వారా, ప్రసంగాల ద్వారా ధిక్కరించారు. కళను ప్రజల ఆయుధంగా మార్చగల సామర్థ్యం ఉందని ఆయన నమ్మకం. అదే విశ్వాసం ఆయన చలనచిత్రాల వైభవంలో ప్రతిఫలించింది. తమ్మారెడ్డి గోపాల కృష్ణమూర్తి కృషికి గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2007లో రఘుపతి వెంకయ్య అవార్డును ప్రదానం చేసింది. బంగారు గాజులు చిత్రానికి నంది అవార్డు, ధర్మాదాత చిత్రానికి ఫిల్మ్‌ఫేర్ అవార్డు లభించాయి. జీవితాంతం ఆయన కొనసాగించిన హేతువాద ధోరణి, వామపక్ష చింతన, ప్రజాస్వామ్య నిబద్ధత ఆయనను ఒక ప్రత్యేకమైన సాంస్కృతిక వ్యక్తిత్వంగా నిలిపాయి. ఆయన వారసత్వం కేవలం సినిమాల్లోనే కాకుండా తెలుగు సమాజంలోనూ సజీవంగా ఉంది. ఆయన చూపిన విలువలు, ఆయన నిలబెట్టిన హేతువాద%–%వామపక్ష దృక్పథం నేటికీ కొత్త తరాలను ప్రభావితం చేస్తున్నాయి. తమ్మారెడ్డి గోపాల కృష్ణమూర్తి జీవితం కళను ప్రజల కోసం అంకితం చేయవచ్చని, సమాజ మార్పు కోసం సృజనాత్మకతను ఆయుధంగా మలచవచ్చని సాక్షాత్కారంగా నిరూపించింది. ఆయన తెలుగు చలనచిత్ర చరిత్రలోనే కాకుండా ప్రజాస్వామ్య చరిత్రలోనూ చిరస్మరణీయుడు.

# అంతరిక్ష రంగంలో భారత్ ఘనత

ప్రపంచవ్యాప్తంగా 04 నుంచి 10 అక్టోబర్ వరకు "ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు" లేదా "వరల్డ్ స్పేస్ వీక్" వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్న శుభ సందర్భంగా ప్రపంచ మానవాళి, ముఖ్యంగా విద్యాలయాల్లో చదువుకుంటున్న విద్యార్థినీవిద్యార్థులు, యువతరం రేపటి అంతరిక్ష ఘన చరిత్రకు నేడు గట్టి పునాదులు వేయడానికి యువత పూనుకోవాలి. 04 అక్టోబర్ 1957 రోజున మానవ నిర్మిత తొలి ఉపగ్రహం 'స్పుత్నిక్–1' అంతరిక్ష కక్షలోకి ప్రవేశపెట్ట బడింది. అదే విధంగా 10 అక్టోబర్ 1967 రోజున ఐరాస చొరవతో అంతరిక్ష పరిశోధనలతో శాంతి స్థాపనకు మాత్రమే కృషి చేయాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ రెండు చారిత్రాత్మక అంతరిక్ష ఘటనలకు గుర్తుగా 04 నుంచి 10 అక్టోబర్ వరకు ఈ వారోత్సవాలు పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా భారతదేశవ్యాప్తంగా డాక్టర్ సచిన్ బాంబా నేతృత్వంలో విద్యాలయాల్లో యువతకు అంతరిక్ష శాస్త్రం పట్ల అవగాహన కలిపిస్తూ భవిష్యత్తులో వారు అంతరిక్ష రంగాన్ని కెరీర్‌గా తీసుకునే విధంగా ప్రేరణ కల్పించడానికి కృషి జరుగుతున్నది. ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల వేదికగా మన ఇస్రో సాధించిన ఘనకార్యాలను నేటి యువతకు వివరించడం, భారత అంతరిక్ష టెక్నాలజీలో వస్తున్న పెను ఆఘధునిక మార్పులను ఎక్కువగా పెట్టడం, నేటి యువ తరాన్ని అంతరిక్ష రంగం వైపుకు ఆకర్షించడం, అంతరిక్ష రంగంలో వస్తున్న టెక్నాలజీ మార్పులను ఆసక్తికరంగా ప్రయోగ పూర్వకంగా వివరించడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడం ఉచితంగా ఉంటుంది. భారతీయ యువతను 'స్టెమ్' కోర్సుల వైపు ఆకర్షించడానికి "స్పేస్ ఆన్ వీల్స్", "స్పేస్ ట్యూటర్స్"లను వినియోగించడం, అంతరిక్ష ఆవిష్కరణ గూర్చి విడమర్చా తెలుపడం, జాతీయ అభివృద్ధితో పాటు సమైక్యతను సాధించడం, విద్యాలయాల్లో అంతరిక్ష అంశాల్లో పలు పోటీలను నిర్వహించడం లాంటివి నిర్వహించాలి.



2025 ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల ఇతివృత్తంగా "అంతరిక్షంలో ఆవాసం" లేదా "లివింగ్ ఇన్ స్పేస్" అనబడే అంశాన్ని తీసుకొని వివరించడం కొనసాగుతున్నది. సాంప్రదాయ ఖగోళ శాస్త్రంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేస్తూ ముందుకు సాగడం ముఖ్యమని కూడా అవగాహన కల్పించడం జరుగుతోంది. అంతరిక్ష శాస్త్రం పట్ల యువత దృష్టిని ఆకర్షిస్తూ, వారిని అంతరిక్ష కోర్సుల వైపు మరల్చడం అనే ప్రధాన ఉద్దేశంతో పలు కార్యక్రమాలను పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించడం నేటి అవసరంగా భావించాలి. ఇస్రో శాస్త్రవేత్తలతో ముఖాముఖి, ప్లానిటోరియం సందర్శనం, శాస్త్రజ్ఞులతో ప్రసంగాలు, అంతరిక్ష అంశాల్లో పోటీలు, శుభాంశ్ శుక్లా లాంటి వ్యోమగాములతో ప్రసంగాలు లాంటివని ఏర్పాటు చేయడం వల్ల మంచి ఆశించిన ఫలితాలు సిద్ధిస్తాయని నమ్మాలి. మన ప్రతిష్టాత్మక ఇస్రో విభాగం మన జాతి గౌరవవేతనం చిహ్నంగా ప్రస్తుతించాలి. భారత అంతరిక్ష పరిశోధనలతో మానవాళికి ఎనలేని ప్రయోజనాలు ఒనగూరుతాయని తెలుసుకోవాలి. కమ్యునికేషన్స్, వాతావరణ మార్పులు, విపత్తుల ముందస్తు అంచనాలు, టెలివిజన్ ప్రసారాలు, వ్యవసాయరంగ ప్రయోజనాలు, విపత్తు నివారణ చర్యలకు ఉపక్రమించడం, దేశ ఆర్థికాభివృద్ధి, జీవన ప్రమాణాలు పెరగడం, స్మార్ట్‌ఫోన్,/ఆన్‌లైన్ లాంటి అనువర్తనాలను కలిగిస్తున్న ఇస్రో సేవలకు కృతజ్ఞతలు తెలియజేద్దాం, అంతరిక్ష శాస్త్రవేత్తలకు సలాం కొడదాం.

# జీవవైవిధ్య పరిరక్షణలో వన్యప్రాణులు

పాతరాతి యుగం నుంచి నేటి వరకు కూడా ప్రపంచ మానవాళి ఆహారం, ఔషధాలు, గృహనిర్మాణం, ఇంధనం, వస్త్రాల కోసం వనాలపై లేదా అటవీ వృక్ష జంతుజాలాలపై ఆధారపడి ఉంటున్నాడు. ప్రకృతి సహజ అందాల విందులు ఆరబోస్తున్న అటవీ సంపద పర్యావరణ వ్యవస్థను కాపాడడం జరుగుతున్నప్పటికీ మానవ తప్పిదాలతో వన్యప్రాణుల సంఖ్య తగ్గడం, జీవ వైవిధ్యానికి విఘాతం కలగడం జరుగుతున్నది. అన్ని రకాల వృక్ష జంతు జాతులతో మనిషి కలిసి స్నేహంగా జీవితాలను గడపని యెడల రాబోయే తరాలు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వన్యప్రాణుల సమతుల్యత దెబ్బతినకుండా వాటిని రక్షించుకుంటూ, జీవవైవిధ్యానికి పట్టం కట్టవలసిన సమయం ఆసన్నమైనది. భూమిపై సహజంగా జీవితాలను గడుపుతున్న అనేక రకాల జీవరాసులను పరిరక్షించుకోనిఎడల పలు జాతులు అంతరించే ప్రమాదంతో పాటు మానవ ఉనికి కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని అందరం తెలుసుకోవాలి. మన పిల్లలకు అపార సంపదలను సంపాదించిపెట్టినప్పటికీ తాగడానికి చుక్క శుద్ధ నీరు, పోల్చడానికి పరిశుద్ధ గాలి లేనపుడు మనిషి వద్ద ఎన్ని ఉన్నా నిరర్ధకమే అవుతాయని తెలుసుకోవాలి. పర్యావరణ వ్యవస్థను కాపాడడం, జీవ వైవిధ్యాలను సంరక్షించడం, సహజ ప్రక్రియలను నియంత్రించడం, మానవ జాతికి కనీస అవసరాలు తీర్చడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరడానికి వన్యప్రాణులు అమూల్య సేవలను అందిస్తున్నాయి. మనిషి అడక ముందే కూడు, గూడ, గుడ్డను ఇస్తున్న వన్యప్రాణుల పరిరక్షణ అవసరాలను ప్రజల్లో ఏకరువు పెట్టడానికి, హెచ్చరికలు చేయడానికి ప్రతి ఏట 02 –08 అక్టోబర్ "జాతీయ వన్యప్రాణి వారోత్సవాలు" లేదా నేషనల్ వైల్డ్‌లైఫ్ వీక్" నిర్వహించడం జరుగుతున్నది. అడవుల్లో దాదాపు 60,000 వృక్ష జాతులు, 80 శాంతం ఉభయచర జాతులు, 75 శాతం పక్షి జాతులు ప్రపంచవ్యాప్త 1.6 మిలియన్ల ప్రజలకు నేరుగా నిత్యావసరాలను తీర్చుతున్నాయి. నేటి జీవజాతుల్లో దాదాపు ఒక్క మిలియన్ వరకు అంతరించే అంచున ఉన్నాయని భయంకర వాస్తవమే నిజమైతే మానవ శాంతియుత జీవనం బుగ్గిపాలు కావడం తప్పనిసరి. భూమిని, భూగ్రహంపై సహజంగా జీవిస్తున్న జీవరాశులను కాపాడకపోవడం మన కనీస కర్తవ్యం అని తెలుపులతో పాటు జీవవైవిధ్య పరిరక్షణకు అవసర నిధులు కూడా సహకరించడం ప్రధాన అంశమని ఐరాస పేర్కొంటున్నది. ప్రపంచ సగం జిడిపీ ప్రకృతి సంపద మీదనే ఆధారపడి ఉంటున్నది. జీవవైవిధ్య పరిరక్షణకు లేవదా పునర్నిర్మాణానికి ప్రతి ఏట 143 బిలియన్ల డాలర్ల నిధులను ప్రపంచ దేశాలు అందిస్తున్నాయని, ఈ సత్కార్య నిర్వహణకు 824 బిలియన్ డాలర్లు అవసరం అవుతాయని, కనీసం ఏడాదికి 500 బిలియన్ డాలర్లు అయినా ప్రపంచ దేశాలు వెచ్చించాలని ఐరాస ప్రధాన కార్యదర్శి పేర్కొనడం విశేషం. భారతీయ "డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యూజియమ్స్ అండ్ జూస్" అనే సంస్థ జాతీయ స్థాయిలో వన్యప్రాణుల పరిరక్షణ కార్యాలు పటిష్ట పథకాలతో నడవాలి. భారత ప్రజలు, భూగోళం పరిరక్షణకు పెట్టుబడులు పెట్టడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. దేశ జనాభా ఆయురారోగ్యాలకు జీవవైవిధ్యంతో పాటు పర్యావరణ వ్యవస్థల సమతుల్యత అవసరం అవుతాయని, వీటి సాధనకు అవసరమైన ఆర్థిక నిధులు అందించాలని కోరడం జరుగుతున్నది. జాతీయ వన్యప్రాణి వారోత్సవాల వేదికగా ప్రజలకు అవగాహన కల్పించడం, వన్యప్రాణులను కాపాడే సంస్థలు లేదా వ్యక్తులను గుర్తించడం, ఆర్థిక నిధుల సేకరణ, ప్రభుత్వాల చొరవ, ప్రజల సహకారం, ఎన్జీవోల చొరవ లాంటి వి నిర్వహిస్తేనే వన్యప్రాణుల పరిరక్షణ ఆవశ్యతకతను వివరించే కార్యశాలలు, సెమినార్లు, ఆన్‌లైన్ లేదా ఆఫ్–లైన్ అవగాహనలు, నిధుల సేకరణ కార్యక్రమాలు, ప్రపంచ దేశాల సమన్వయ సహకారాలు, విజ్ఞాన వితరణలు లాంటివి నిర్వహించడం మంచిది. పర్యావరణ సమతుల్యతకు గొడుగు పట్టడం, జీవవైవిధ్యానికి ఊపిరులూదడం, సహజ అందాలను ఆస్వాదిస్తూ కాపాడుకోవడం లాంటివి నిరంతరం కొనసాగాలి. జీవవైవిధ్య పరిరక్షణతో ఆహార భద్రత, ఔషధాల లభ్యత, శుద్ధ జలాలు/పీల్చే గాలులు, వాతావరణ సానుకూల మార్పులు సమకూరుతాయి. ఈ విషయాలను నేటి మనిషి పెడచెవిన పెట్టి విధ్వంసానికి పాలుపడితే రేపటి తరం మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, మనం కూర్చున్నా కొమ్మను మనమే నరుక్కోవద్దని గుణపాఠం నేర్చుకోవడంతో పాటు జీవవైవిధ్య దీపం ఉండగానే భూగృహాన్ని లేదా ఇల్లును చక్కదిద్దుకుందాం.

# పాలకూర, మెంతి కూర.. ఆరోగ్యానికి ఏది బెస్ట్..



ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి.వీటిని తినడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. వీటిలో చాలా మంది ఎక్కువగా పాలకూర, మెంతులు, ఆవాలు ఆకుకూరలు వంటికి ఎక్కువగా వాడుతారు. అయితే వీటి మూడింటిలో దేనిలో ఎక్కువ పోషకాలు ఉంటాయి. ఆకు కూరలు మన ఆరోగ్యానికి ప్రయోజనకరంగా భావిస్తారు.. ఎందుకంటే అవి అమితమైన పోషకాలను కలిగి ఉంటాయి. అయితే కొన్ని ఆకుకూరలు రుచికి కొంచెం బాగోలేక పోవడం వలన పిల్లలు వాటిని తినడానికి వెనకాడుతారు. కానీ పాలకూర, మెంతులు, ఆవాలు వంటి ఆకుకూరలు మనకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. ఈ ఆకుకూరల్లో కొన్నింటిలో ఇనుము సమృద్ధిగా ఉంటే, మరికొన్నింటిలో ప్రోటీన్లు అద్భుతంగా ఉంటాయి. దీనివల్ల ఏ ఆకుకూరలు ఎక్కువ పోషకాలు అందిస్తాయి.. వేటిని తినాలని చాలా మంది ప్రజలు ఆలోచిస్తారు. హెల్త్‌లైన్ ప్రకారం, పాలకూరలో మనకు ఇనుము పుష్కలంగా లభిస్తుంది. ఇవి మన శరీరంలో రక్తహీనతకు సహాయపడుతుంది. ఇనుముతో పాటు, పాలకూరలో కేలరీలు, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, కొవ్వు వంటి వివిధ విటమిన్లు కూడా ఉంటాయి, ఇవి శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. పాలకూరలో ఉండే ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇంకా, దాని యాంటీఆక్సిడెంట్లు ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తాయి. పాలకూర తినడం కళ్ళకు ప్రయోజనకరంగా ఉంటుందని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా ఇది మన శరీరంలో రక్తపోటును కూడా తగ్గించేందుకు సహాయపడుతుంది.

మన ఆరోగ్యానికి ఆవాల ఆకుకూరలు కూడా ఒక మంచి ఎంపిక. వీటిలో పోషకాలతో కూడా సమృద్ధిగా ఉంటాయి. అంతేకాకుండా కేలరీలు, ప్రోటీన్, కొవ్వు, కార్బోహైడ్రేట్లు, విటమిన్ ఎ, విటమిన్ బి6, విటమిన్ సి, విటమిన్ ఇ విటమిన్ కె కూడా ఉంటాయి. వాటిలో కాల్షియం, ఐరన్, పొటాషియం కూడా ఉంటాయి. యాంటీఆక్సిడెంట్‌గా, ఆవాల ఆకుకూరలు వివిధ ఆరోగ్య పరిస్థితులకు ప్రయోజనకరంగా ఉంటాయి.ఇవి మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచేందుకు దోహదపడుతాయి.వీటిలో ఉండే బీటా-కెరోటిన్ మన గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మెంతి ఆకుకూరను ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా భావిస్తారు.ఎందుకంటే వీటిలో విటమిన్లు ఎ, సి, కె ఉంటాయి. ఇవి ఇనుము, కాల్షియం, ఫైబర్, ప్రోటీన్,యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి.ఇవన్నీ మన శరీరభాగాల పనితీరును మెరుగుపరుస్తాయి.వీటిలో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండటం వల్ల, అవి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి.

## బాగా నిద్రపోవాలంటే..



ప్రస్తుత రోజుల్లో చాలా మంది నిద్రలేమి సమస్యతో ఇబ్బందిపడుతున్నారు. నిద్రలేకపోవడం వల్ల చాలా సమస్యలు వస్తాయి. రాత్రుళ్ళు సరైన నిద్ర లేకపోతే, ఆ మరుసటి రోజంతా చాలా చిరాగ్గా ఉంటుంది. ఏ పనిపైన కాన్సంట్రేట్ చేయలేరు. చాలా ఇబ్బందిగా అనిపిస్తుంది. మీరు కూడా రాత్రి సరిగా నిద్ర రావటం లేదని బాధపడుతున్నారా? అయితే, ఈ చిన్న చిట్కాతో హాయిగా నిద్రపోవచ్చు. రాత్రి పడుకునే ముందు ఒక గ్లాసు పాలు తాగితే హాయిగా ప్రశాంతంగా నిద్రపోవచ్చు. పాలలో ట్రిప్టోఫాన్ అనే అమినో యాసిడ్ పుష్కలంగా ఉంటుంది. ఇది మంచి నిద్ర రావడానికి సహాయపడుతుంది. పాలలో ప్రోటీన్, విటమిన్లు, కాల్షియం వంటి అవసరమైన పోషకాలు కూడా ఉన్నాయి. ఇవి మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. పాల పదార్థలలో మెగ్నీషియం, జింక్ ఉంటుంది. ఇవి మెదడు రసాయనాల ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి సరైన మోతాదులో అందితే శరీరం ఆరోగ్యమైన నిద్రను పొందుతుంది. పాలు తాగడం వలన బలమైన ఎముకలు, కండరాలను నిర్మించడంలో సహాయపడతాయి. మంచి నిద్రను పొందేల చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పాలు, పాల పదార్థాల్లో ట్రిప్టోఫాన్ అనే సహజమైన అమినో ఆమ్లం ఉంటుంది. సెరోటోనిన్ , మెలటోనిన్ లాంటి మెదడు రసాయనాల నిర్మాణానికి అవసరమైన ముఖ్యమైన మూలకంగా పనిచేస్తుంది. ఇది మన మనస్సు ను విశ్రాంతి చెందేలా చేసి హాయిగా నిద్ర పోయేలా సహాయపడతాయి. పలు పరిశోధనల ప్రకారం పాలు, ఇతర పాల ఆహారాల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, యాంటి ఇన్ఫలమేటరీ సమ్మేళనాలు శరీరాన్ని ప్రశాంతంగా ఉంచడంలో సహాయపడతాయి. దీని వలన మంచి నిద్రను పొందవచ్చు. పాలలో అధిక నాణ్యత గల ప్రోటీన్లు కండరాల పునరుద్ధరణకు సహాయ పడతాయి. దీనిలోని ప్రోటీన్ నెమ్మదిగా జీర్ణమవుతుంది. విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో కండరాలు బలంగా తయారు అవుతాయి.

## సూర్య నమస్కారాలతో ఇన్ని లాభాలా?



నేటి బిజీ బిజీ లైఫ్‌లో చాలా మంది ప్రజలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. కానీ, మీ రోజును కేవలం 10 నిమిషాల సూర్య నమస్కారంతో ప్రారంభించడం వల్ల మీ శరీరానికి శక్తివంతం కావడమే కాకుండా అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చు అంటున్నారు నిపుణులు.. సూర్య నమస్కారం అనేది 12 యోగా భంగిమలను కలిపి పూర్తి శరీర వ్యాయామంగా పరిగణించబడే యోగాభ్యాసం. ప్రతిరోజు ఉదయాన్నే సూర్యనమస్కారాలు చేయడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు పొందుతారు. ప్రతి రోజూ ఉదయం సూర్య నమస్కారం చేయడం వల్ల శరీర జీవక్రియ సక్రియం అవుతుంది. ఇది జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. మలబద్ధకం, గ్యాస్, అజీర్ణం వంటి కడుపు సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇది ప్రేగులను కూడా పూర్తిగా శుభ్రపరుస్తుంది. ముఖ్యంగా మహిళలు ప్రతిరోజు ఉదయం సూర్య నమస్కారం చేస్తే పురుషుల కంటే ఎక్కువ లాభాలు పొందుతారట. సూర్యనమస్కారాల విధానం ద్వారా శరీరంలోని అన్ని వ్యవస్థలను ప్రభావితం చేస్తుంది. సూర్య నమస్కారాలు వెన్నెముక సామర్థ్యాన్ని మెరుగుపరచడంతో పాటు వెన్నెముక, భుజాలు, చేతులు, కాళ్ళ కండరాలను బలపరుస్తాయి. సూర్య నమస్కారం చేయడం వల్ల శరీరానికి నూతన శక్తి లభిస్తుంది. ఉదయాన్నే ఈ యోగాసనం చేయడం వల్ల మీ శరీరం చురుగ్గా మారుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత మహిళలు సూర్య నమస్కారాలు చేస్తే రక్త ప్రసరణ వ్యవస్థ మెరుగుపడుతుంది..చర్మం ప్రకాశవంతంగా, యవ్వనంగా మారుతుంది. అలాగే, జీర్ణక్రియ సమస్యలతో బాధపడుతున్న మహిళలు ఉదయాన్నే సూర్యనమస్కారం చేస్తే మంచి ఫలితాలు పొందుతారు. ప్రతి రోజు ఉదయం సూర్య నమస్కారం చేస్తే జ్ఞాపకశక్తి కూడా మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. క్రమం తప్పకుండా సూర్యనమస్కారాలు చేయటం వల్ల మెదడులో కొత్త ఆలోచనలు కలుగుతాయి. ఇది దృష్టిని పెంచుతూ పని సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. శరీరంలోని అదనపు కొవ్వు కరుగుతుంది. ఇది జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఫలితంగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. శరీరం సన్నగా, దృఢంగా ఉంటుంది. ముఖ్యంగా మలబద్ధకంతో బాధపడే వారు కూడా ఈ సూర్య నమస్కారాలు చేయడం వల్ల తొందరగా మంచి ఫలితాలు పొందగలుగుతారని నిపుణులు చెబుతున్నారు.

## షుగర్ ఉన్నవాళ్లు అరటిపండు తినొచ్చా..



షుగర్ ఉన్నవారు అరటిపండ్లు తినవచ్చా..? షుగర్ లెవెల్స్ పెరగకుండా ఉండాలంటే అరటిపండును ఎప్పుడు తినాలి..? ఎంత తినాలి ? లేత అరటిపండు ఎందుకు మంచిది..? అరటిపండ్లు మన దేశంలో సర్వసాధారణం. గుడిలో ప్రసాదంగా, టిఫిన్ బాక్స్‌లో స్నాక్‌గా, వ్యాయామం తర్వాత శక్తి కోసం అందరూ దీన్ని ఇష్టపడతారు. అయితే షుగర్ ఉన్నవాళ్లు అరటిపండు తినొచ్చా..? తింటే షుగర్ పెరిగుతుందా? అనే డౌట్లు చాలా మందిలో ఉంటాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు అరటిపండ్లను పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వాటిని తినే సమయం, పరిమాణం, అరటిపండు రకాన్ని బట్టి వాటిని సురక్షితంగా తినవచ్చు. నెమ్మదిగా శక్తి: అరటిపండులోని కార్బోహైడ్రేట్లు నెమ్మదిగా జీర్ణమవుతాయి. అందుకే షుగర్ లెవెల్స్ అకస్మాత్తుగా పెరగవు. ఇది చక్కెరలో ఆకస్మిక పెరుగుదలను నివారిస్తుంది. ఫైబర్: ఇందులో ఉండే ఫైబర్ చక్కెర రక్తంలోకి త్వరగా చేరకుండా అడ్డుకుంటుంది. పొటాషియం: కండరాలు సరిగ్గా పనిచేయడానికి, అలసట తగ్గడానికి పొటాషియం చాలా ఉపయోగపడుతుంది. వ్యాయామం చేసే షుగర్ పేషెంట్లకు ఇది మంచిది. విటమిన్లు: విటమిన్ సి, విటమిన్ బి6 వంటి పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. మానసిక ప్రశాంతత: అరటిపండులో ఉండే విటమిన్ బి6 మనసును ప్రశాంతంగా ఉంచే రసాయనాలను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. షుగర్ ఉన్నవాళ్లు అరటిపండ్లు తినవచ్చా? అరటిపండు మితమైన గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. అంటే ఇది ఇతర స్వీట్ల కంటే నెమ్మదిగా చక్కెరను పెంచుతుంది. అయితే మీరు ఎంత తింటున్నారు..? అనేదానిపై నియంత్రణ ముఖ్యం. నిపుణుల సలహా: మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి ఎప్పుడు, ఎంత తినాలి అనేది మీ డైటీషియన్ లేదా డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది. అరటిపండు తినడానికి సరైన సమయం ఏది? అరటిపండ్లను అన్నం లేదా రోటీ వంటి కార్బోహైడ్రేట్ ఎక్కువగా ఉండే భోజనంతో కలిపి తినకూడదు. సరైన పద్ధతి: అరటిపండ్లను ఉదయం టిఫిన్ తర్వాత లేదా మధ్యాహ్నం భోజనంలో స్నాక్‌గా తినడం మంచిది. ఉదయం లేదా మధ్యాహ్నం తినడం వల్ల మీరు చేసే పనుల ద్వారా కేలరీలు ఖర్చవుతాయి. ఇది చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరిగే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఏ రకమైన అరటిపండు తినాలి..? అరటిపండు ఎంత పండితే.. అందులో చక్కెర శాతం అంత పెరుగుతుంది. కొద్దిగా పండని (లేత) అరటిపండ్లను ఎంచుకోవడం వల్ల చక్కెర తక్కువగా ఉంటుంది. కాబట్టి అవి షుగర్ పేషెంట్లకు మరింత మంచివి.

## ప్రకృతి ఇచ్చిన వరం కాకర ఆకులు..



భారతీయులు ఉపయోగించే కూరాగాయాల్లో కాకర కాయ ఒకటి. అయితే కాకర కాయ చేదుగా ఉంటుంది కనుక ఎక్కువ మంది దీనిని తినడానికి ఇష్టపడరు. అయితే కాకరకాయ మధుమేహ నియంత్రణ సహా ఎన్నో ఆరోగ్యప్రయోజనాలు ఇస్తుంది. కాకరకాయ మాత్రమే కాదు కాకరకాయ ఆకులు కూడా అనేక ప్రయోజనాలు ఇస్తుందని తెలుసా.. కాకర ఆకులుమధుమేహాన్ని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. దీనిని ఆహారంలో ఎలా చేర్చుకోవచ్చు? కాకరకాయ చేదుగా ఉంటుంది. అయితే ఇది ఔషధ గుణాలతో ప్రసిద్ధి చెందింది. ఇది చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. దాని ఆకులు ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. కాకరకాయతో పాటు దీని ఆకులు చాలా కాలంగా ఆయుర్వేదంలో వివిధ వ్యాధుల చికిత్సకు ఉపయోగించబడుతున్నాయి. కాకరకాయ ఆకులు ఆకుపచ్చగా ఉంటాయి. అంచులు ముళ్ళు తరహాగా ఉంటాయి. చేదు రుచిని కలిగి ఉంటాయి. ఈ ఆకులు వివిధ రకాల పోషకాలను కలిగి ఉన్నాయి. వివిధ రకాల వ్యాధుల చికిత్సలో సహాయపడుతున్నాయి. మధుమేహాన్ని నియంత్రించడానికి కాకరకాయని వంటింటి చిట్కాలలో ఉపయోగిస్తారు. ఇది ఫైబర్, విటమిన్లు ఎ, సి సహా ఇతర పోషకాలకు మూలం. కానీ దీని ఆకులు కూడా ప్రయోజనకరం అని నిపుణులు చెబుతున్నారు. నిపుణులు ఏమంటున్నారు? ఆయుర్వేద నిపుణుడు కిరణ్ గుప్తా కాకర ఆకుల ఆరోగ్య ప్రయోజనాల గురించి మాట్లాడుతూ.. కాకరకాయ ఆకులు మధుమేహాన్ని తగ్గించడంలో సహాయపడతాయని వివరించారు. వీటిల్లో ఇన్సులిన్ లాంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. ప్రతిరోజూ కాకర ఆకుల రసం తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రించబడతాయి. జీర్ణక్రియకు ప్రయోజనకరంగా ఉంటుంది. కడుపును శుభ్రపరచడంలో సహాయపడుతుంది. కాకరకాయ ఆకులను తీసుకోవడం వల్ల శరీరానికి ఐరెన్, ఫోలిక్ ఆమ్లం లభిస్తుంది. హిమోగ్లోబిన్‌ను పెంచడానికి ప్రయోజనకరంగా ఉంటాయి. కాకరకాయ ఆకులను రసం తయారు చేసుకుని తాగడం లేదా పచ్చిగా నమలడం చేయాలి. కాకర ఆకుల రసాన్ని ఎలా చేసుకోవాలంటే 6 నుంచి 8 కాకరకాయ ఆకులను తీసుకుని బాగా కడిగి.. మిక్సీ గిన్నెలో వేసుకుని కొంచెం నీరు వేసి గ్రెండ్ చేసుకోవాలి. తర్వాతా ఈ రసాన్ని వడకట్టి ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవాలి. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో పాటు.. హిమోగ్లోబిన్‌ను పెంచడంలో సహాయపడుతుంది. ప్రత్యామ్నాయంగా కాకరకాయ ఆకులను నీటితో శుభ్రం చేసుకుని పచ్చిగా నమలవచ్చు. అయితే మితంగా తీసుకోవాలి. అధిక పరిమాణంలో తీసుకోవడం వల్ల లో షుగర్ లేదా ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయి.

# కరూర్ తొక్కిసలాట.. విజయ్ పార్టీకి మద్రాస్ హైకోర్టులో చుక్కెదురు

**ఇంటర్నెట్‌డెస్క్:** టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీ తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తు కోరుతూ విజయ్ పార్టీ వేసిన పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు తోసిపుచ్చింది. విజయ్ పిటిషన్‌కు సంబంధించి శుక్రవారం మదురై బెంచ్ విచారణ జరిపింది. ఈసందర్భంగా ధర్మాసనం విజయ్ పార్టీపై ఆగ్రహం వ్యక్తంచేసింది. కరూర్ ఘటనపై పోలీసుల దర్యాప్తు ఇంకా ప్రారంభదశలోనే ఉన్న విషయాన్ని గుర్తుచేసింది. ఈక్రమంలోనే సీబీఐ దర్యాప్తు కోరడం సరికాదని పేర్కొంది. ఈ సందర్భంగా కోర్టులను రాజకీయ వేదికలుగా మార్చవద్దని వ్యాఖ్యానించింది. సీబీఐ దర్యాప్తు కోరుతూ భాజపా న్యాయవాది జీఎస్ మణి దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా కొట్టివేసింది. ఇక, విచారణ సందర్భంగా రాజకీయ పార్టీలకు కోర్టు కీలక సూచనలు చేసింది. భవిష్యత్తులో నిర్వహించే బహిరంగ సభలు, సమావేశాల్లో తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు, అంబులెన్స్ సేవలు, నిష్క్రమణ మార్గాలు వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని పేర్కొంది. ప్రజల ప్రాణాల రక్షణకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని వెల్లడించింది. ఈక్రమంలో ప్రామాణిక నిర్వహణ విధాన నిబంధనలు రూపొందించే వరకు హైవేలపై ఏ రాజకీయ పార్టీ సభలకు పోలీసులు అనుమతివ్వరని తమిళనాడు ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. మరోవైపు.. ముందస్తు బెయిల్ కోరుతూ టీవీకే నామక్కల్ జిల్లా కార్యదర్శి సతీష్‌కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ర్యాలీ సమయంలో జన సమూహాన్ని నియంత్రిం చడంలో పార్టీ ఎందుకు విఫలమైందని న్యాయమూర్తి ప్రశ్నించారు.



తొక్కిసలాట బాధితులకు అదనపు పరిహారం కోరుతూ మరో పిటిషన్ దాఖలైంది. దీనిపై స్పందన కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

**విజయ్‌పై డీఎంకే ఆరోపణలు..**

తొక్కిసలాటపై ఇటీవల విజయ్ తనను ఏదైనా చేయండి కానీ, ప్రజల జోలికి వెళ్లొద్దంటూ సీఎం స్టాలిన్ లక్ష్యంగా కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై అధికార డీఎంకే పార్టీ గట్టిగా స్పందించింది. సినిమాల్లో మాదిరిగానే నిజ జీవితంలో కూడా విజయ్ నటన విఫలమైందంటూ పార్టీకి చెందిన వార్తా పత్రిక తన సంపాదకీయంలో విమర్శలు చేసింది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఇప్పటికే పరిహారం చెల్లించిందని, కానీ.. విజయ్ ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడాన్ని తప్పుబట్టింది. తనను అరెస్టు చేయాలంటూ సవాలు విసురుతూ.. 41 మంది మరణించిన అంశాన్ని దారి మళ్లించేందుకు విజయ్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించింది. తొలుత డిసెంబరు 13న షెడ్యూల్ చేసిన పర్యటనను ముందుకు జరపడంపై పలు అనుమానాలు వ్యక్తంచేసింది.

# భారత్‌తో దౌత్య బంధమే కాదు

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌పై మరోసారి తన ప్రేమను చాటుకున్నారు. భారతీయ సినిమాలు అంటే తనకు ఎంతో ఇష్టమని తెలిపారు. భారతీయ సినిమాలకు రష్యాలో చాలా పాపులారిటీ ఉందని చెప్పారు. సోచిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ పుతిన్ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారతీయ సినిమాలంటే తనకు చాలా ప్రేమ అని, అందుకే ఇండియన్ సినిమాలను రాత్రింబవళ్లు ప్రసారం చేసేందుకు ప్రత్యేకంగా ఓ టెలివిజన్ ఛానెల్‌ను నిర్వహిస్తున్నామని పుతిన్ తెలిపారు. భారత్ వెలుపల ఆ దేశానికి చెందిన సినిమాలను నిరంతరం ప్రసారాలు చేస్తున్న ఏకైక దేశం బహుశా రష్యానేనని అన్నారు. రెండు దేశాల మధ్య రాజకీయ, దౌత్య సంబంధాలు మాత్రమే గాక, సాంస్కృతిక, మానవీయ బంధం కూడా బలంగా ఉందని పేర్కొన్నారు. చాలామంది భారతీయ విద్యార్థులు రష్యాలో చదువుతున్న విషయాన్ని పుతిన్ గుర్తుచేశారు. భారతీయ సంస్కృతి, ముఖ్యంగా సినిమాలపై రష్యన్‌లు విపరీతమైన ఆసక్తి కనబరుస్తారని అన్నారు. కాగా సోవియట్ కాలం నుంచే రష్యాలో భారతీయ సినిమాలకు మంచి ఆదరణ లభిస్తోంది. రాజ్‌కపూర్, మిథున్ చక్రవర్తి లాంటి బాలీవుడ్ స్టార్ల పేర్లు ఇప్పటికీ ప్రతి రష్యన్ ఇంట్లో వినిపిస్తాయి. ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో పాశ్చాత్య సినిమాలు రాకుండా మాస్కో నిషేధం విధించింది. దాంతో బాలీవుడ్ చిత్రాలకు ఆదరణ పెరిగింది. 1982లో మిథున్ చక్రవర్తి నటించిన 'డిస్కో డ్యాన్సర్' మూవీ సోవియట్ యూనియన్‌లో ప్రభంజనం సృష్టించింది. ఆ సినిమా చూసేందుకు జనాలు బారులు తీరారు. అది అత్యధిక వసూళ్లు రాబట్టిన ఇండియన్ సినిమాగా నిలిచింది. ఆ



సినిమాలోని 'జిమ్మీ జిమ్మీ ఆజా ఆజా' అనే పాట రష్యాలో మార్మోగిపోయింది. కాగా, భారతీయ సినిమాలపై పుతిన్ తన ప్రేమను వ్యక్తపర్చడం ఇదే తొలిసారి కాదు. గతేడాది బ్రిక్స్ సదస్సు సమయంలోనూ ఇండియన్ మూవీస్‌పై ఆయన స్పందించారు. ఇండియన్ మూవీస్‌ను ప్రచారం చేసేందుకు ప్రత్యేక వేదిక ఏర్పాటు చేస్తామని చెప్పారు.

**భారతీయ సినిమాలంటే చాలా ఇష్టం..**
**వాటి ప్రసారం కోసం రష్యాలో ప్రత్యేక టెలివిజన్ ఛానెల్ ఉంది : పుతిన్**

భారత్-రష్యా మధ్య మంచి సంబంధాలు ఉన్న విషయం తెలిసిందే. రాజకీయంగా, దౌత్యపరంగా రెండు దేశాల మధ్య మంచి సంబంధాలు కొనసాగుతున్నాయి. రష్యా చమురు కొనుగోలు కారణంగా భారత్‌పై అగ్రరాజ్యం అమెరికా విధించిన అధిక టారిఫ్‌లతో మాస్కోతో న్యూఢిల్లీ బంధం మరింత బలపడుతోంది. ఈ నేపథ్యంలో భారత్‌పై రష్యా అధినేత పుతిన్ (%ఎశ్రీఖఎఅఎఅతీ్రాబ్అఅ%) తన ప్రేమను చాటుకున్నారు. భారతీయ సినిమాలంటే తనకు చాలా ఇష్టమని తెలిపారు. ఇండియన్ ఫిల్మ్స్ (%×అఎఖఅ జఅఅవఖ%)కు రష్యాలో భారీ ప్రజాదరణ ఉందని అన్నారు. నల్లసముద్రంలోని రిసార్ట్ నగరం సోచిలో జరిగిన చర్చా కార్యక్రమంలో పుతిన్ మాట్లాడుతూ.. భారతీయ సినిమాలపై తన ప్రేమను చాటుకున్నారు. 'భారత దేశమే కాదు.. భారతీయ సినిమాలంటే మాకు చాలా ఇష్టం. అందుకే భారతీయ సినిమాలను రాత్రి, పగలు ప్రసారం చేసేందుకు ఓ ప్రత్యేక టెలివిజన్ ఛానెల్‌ను నిర్వహిస్తున్నాం. బహుశా భారత సినిమాల ప్రసారానికి ప్రత్యేక టెలివిజన్ ఛానల్ ఉన్న ఏకైక దేశం రష్యానే కావొచ్చు' అని పుతిన్ వ్యాఖ్యానించారు. రష్యా-భారత్ మధ్య రాజకీయంగా, దౌత్యపరంగానే కాకుండా సాంస్కృతిక, మానవతా సంబంధాలు కూడా బలంగా ఉన్నాయని పుతిన్ తెలిపారు. తమ దేశంలో చాలా మంది భారతీయ విద్యార్థులు చదువుతున్నారన్నారు. భారతీయ సంస్కృతి, సినిమాల పట్ల రష్యన్లకు చాలా ఆసక్తి ఉందని పుతిన్ ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. కాగా, సోవియట్ కాలం నుంచే భారతీయ సినిమాలకు రష్యాలో మంచి ఆదరణ ఉంది. రాజ్ కపూర్, మిథున్ చక్రవర్తి వంటి బాలీవుడ్ తారల పేర్లు రష్యాలోని ప్రతీ ఇంట్లో వినిపిస్తాయి. 1982లో మిథున్ చక్రవర్తి నటించిన బ్లాక్‌బస్టర్ 'డిస్కో డాన్సర్' సోవియట్ హయాంలో అత్యధిక వసూళ్లు రాబట్టిన భారతీయ చిత్రంగా నిలిచింది.

# పాకిస్థాన్ అణచివేత విధానమే ఈ అశాంతికి దారితీసింది

**ఇంటర్నెట్‌డెస్క్:** పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అల్లర్లు హింసాత్మకంగా మారి 12 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై భారత ప్రభుత్వం తొలిసారి స్పందించింది. పాకిస్థాన్ అణచివేత విధానమే ఈ అశాంతికి దారితీసిందని విదేశాంగశాఖ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. "పాక్ ఆక్రమిత జమ్మూకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో జరుగుతోన్న నిరసనలు, అమాయక ప్రజలపై పాక్ బలగాల అరాచకత్వంపై పలు కథనాలు మా దృష్టికి వచ్చాయి. పీవోకేలో మానవహక్కుల ఉల్లంఘనపై దాయాదిని జవాబుదారీ చేయాలి" అని అంతర్జాతీయ సమాజాన్ని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ కోరారు. "పాక్ అణచివేత ధోరణితో పాటు ఆ ప్రాంతంలో వనరులను కొల్లగొట్టడమే ఈ అశాంతికి కారణమని మేం విశ్వసిస్తున్నాం" అని దాయాదిని భారత్ నిందించింది. ఈ అల్లర్లకు భారత్ కారణమని పాక్ పరోక్షంగా వ్యాఖ్యలు చేసింది. మన శత్రుదేశానికి ఉపయోగపడేలా నిరసనలకు దిగొద్దని పాక్ మంత్రి అహ్సన్ ఇక్బాల్ అన్నారు. ఆ దేశ ప్రభుత్వ అశక్తతను భారతపై



రుద్దాలని చూశారు. ఇదిలాఉంటే.. పీవోకే తమ దేశంలో అంతర్భాగమని భారత్ ఎప్పటికప్పుడు స్పష్టం చేస్తూనే ఉంది "కశ్మీర్ విషయంలో భారత్‌కు స్పష్టమైన వైఖరి ఉంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను అప్పగించడం మినహా మరో విషయం లేదు. అంతకుమించి మాట్లాడేది లేదు. ఉగ్రవాదుల అప్పగింతపై వాళ్లు మాట్లాడితే మేమూ మాట్లాడతాం. మరో మాట మాట్లాడే ఉద్దేశం మాకు లేదు. ఇందులో ఎవరి మధ్యవర్తిత్వాన్ని కోరుకోవడం లేదు. ఎవరూ మధ్యవర్తిత్వం వహించాల్సిన అవసరమూ లేదు" అని ఆపరేషన్ సిందూర్ సమయంలో తేల్చిచెప్పింది. కాగా.. సెప్టెంబర్ 26 నుంచి అవామీ యాక్షన్ కమిటీ నేతృత్వంలో కొన్నిరోజులుగా పీవోకేలో నిరసనలు జరుగుతున్నాయి పాక్ ప్రభుత్వం దశాబ్దాలుగా తమను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కుతోందని నిరసనకారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. 70 ఏళ్లకుపైగా పీవోకేలోని ప్రజలకు ప్రాథమిక హక్కులు కూడా కల్పించలేదని వాపోయారు. పీవోకేలో మౌలిక సంస్కరణలు తీసుకురావాలని.. తమ 38 డిమాండ్లను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ "షటర్-డౌన్.. వీల్-జామ్" పేరుతో అవామీ యాక్షన్ కమిటీ ఈ ఆందోళనలకు పిలుపునిచ్చింది.? ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తీవ్రమవుతుండడంతో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు భారీగా బలగాలను మోహరించింది. ఈ క్రమంలో కాల్పులకు తెగబడటంతో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 150 మంది వరకు గాయపడ్డారు.

# బైక్‌ల కంటే కార్లకు బరువు ఎందుకు..? రాహుల్ వివరణపై భాజపా వ్యంగ్యాస్త్రాలు

**ఇంటర్నెట్‌డెస్క్:** కొలంబియా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వేసిన ఓ ప్రశ్నపై భాజపా వ్యంగ్యాస్త్రాలు విసిరింది. కారు బరువు 3000 కేజీలు ఉంటే.. బైక్ బరువు 100 కేజీలే ఎందుకు ఉంటుందని విద్యార్థులతో మాట్లాడుతూ రాహుల్ వివరణ ఇచ్చారు. ఇదేం అర్థంలేని ప్రసంగమంటూ కమలం పార్టీ నేత అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా విమర్శలు చేశారు. ఇంతకీ కాంగ్రెస్ ఎంపీ ఏం మాట్లాడారంటే..? "ఒక వ్యక్తిని తీసుకెళ్లే కారుకు 3000 కేజీల మెటల్ అవసరం. అదే 100 కేజీల మోటార్ సైకిల్‌పై ఇద్దరు ప్రయాణించవచ్చు. 150 కేజీల మెటల్‌తో తయారైన బైక్ ఇద్దరిని ఎలా తీసుకెళ్తుంది..? కారుకు అంత లోహం ఎందుకు అవసరమవుతోంది..?" అని విద్యార్థులతో రాహుల్



మాట్లాడారు. ఆ ప్రశ్నకు సమాధానం చెప్పే ప్రయత్నం చేశారు. "మోటార్ సైకిల్ ప్రమాదానికి గురైనప్పుడు ఇంజిన్ వేరవుతుంది. దానివల్ల మీకు ఎలాంటి ప్రమాదం జరగదు. కారుకు ప్రమాదం జరిగినప్పుడు ఇంజిన్ కారులోపలికి వెళ్తుంది. కాబట్టి, మీకు ప్రమాదం జరగకుండా ఇంజిన్‌ను అడ్డుకునేలా కారును డిజైన్ చేస్తారు. ఈ కారు సమస్యకు ఎలక్ట్రిక్ మొబిలిటీనే పరిష్కారం చూపిస్తుంది. అది సెంట్రలైజ్డ్ ఎనర్జీ సిస్టమ్‌ను విచ్ఛిన్నం చేస్తుంది" అని రాహుల్ ప్రసంగించారు.

బజాజ్, హీరో, టీవీఎస్ చాలా గ్రేట్.. రాహుల్ గాంధీ పోస్ట్ దీనిపై భాజపా నేత అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా స్పందించారు. "నేను గతంలో ఎన్నడూ ఇలాంటి అర్థంలేని మాటలు వినలేదు. అసలు రాహుల్ గాంధీ ఏం చెప్పాలనుకున్నారో ఎవరైనా డీకోడ్ చేయగలరా..? చెప్తే నేను సంతోషిస్తాను. లేకపోతే మీకూ నాలాంటి పరిస్థితే ఉందా?" అని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు.

## త్వరలో ఆపరేషన్ సిందూర్ 2.0



అనూప్‌గఢ్: త్వరలో ఆపరేషన్ సిందూర్ 2.0 ఉండబోతోందంటూ భారత ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం రాజస్థాన్‌లోని అనూప్‌గఢ్ లోని ఆర్మీ చెక్ పోస్ట్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాకిస్తాన్‌ను భూగోళంలో లేకుండా చేస్తామంటూ వ్యాఖ్యానించారు. త్వరలో ఆపరేషన్ సిందూర్ 2.0 ఉంటుందని.. సైన్యం సిద్ధంగా ఉండాలన్నారు. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేస్తామంటూ హెచ్చరించారు. "ప్రపంచ మ్యాప్‌లో ఉండాలనుకుంటే ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే.. లేదంటే చరిత్ర నుంచి తుడిచిపెట్టుకోవాల్సి వస్తుంది జాగ్రత్త" అని ఆర్మీ చీఫ్ వార్నింగ్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సైన్యం పాక్‌తో చెస్ ఆడిందంటూ వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ 1.0 సమయంలో న్యూఢిల్లీ చూపిన సహనం ఇకపై పునరావృతం కాదు. ఈసారి భారత్ పూర్తిగా సిద్ధంగా ఉంది. పాకిస్తాన్ ప్రపంచ పటంలో ఉండాలా వద్దా అనే విషయాన్ని ఆలోచించేలా చర్యలు తీసుకుంటాం" అని ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. "మీరు పూర్తిగా సిద్ధంగా ఉండండి. భగవంతుడు అనుకుంటే.. ఆ అవకాశం త్వరలోనే వస్తుంది" అంటూ సైనికులకు సూచించారు. ఏప్రిల్ 22న పహల్గాం దాడి అనంతరం ప్రారంభమైన ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాల ఆధారాలను భారత్ ప్రపంచానికి చూపించింది. భారత్ ఆ ఆధారాలను బయటపెట్టకపోయుంటే, పాకిస్తాన్ వాటిని దాచేసేది ..ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాకిస్తాన్‌లో తొమ్మిది లక్ష్యాలను దాడి చేసింది. వాటిలో ఏడును ఆర్మీ, రెండును ఎయిర్ ఫోర్స్ దాడి చేసింది. "మేము లక్ష్యాలను గుర్తించాం ఎందుకంటే మేము కేవలం ఉగ్రవాదులను మాత్రమే నాశనం చేయాలనుకున్నాం" అని ఉపేంద్ర ద్వివేది చెప్పారు.

## భారత్ అన్నింటినీ బలంగా ఎదుర్కొంటుంది





**ఇంటర్నెట్‌డెస్క్:** ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. హఠాత్తుగా వచ్చిపడే షాక్‌లను స్వీకరిస్తున్న భారత సామర్థ్యం బలంగా ఉందన్నారు. శుక్రవారం దిల్లీలో కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్ 2025లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. 'భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయి. ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీస్తున్నాయి. ఇవి భారత్‌కు కూడా దెబ్బే. కానీ, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం మనకు ఉంది. మన ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోంది. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరిగి రాస్తున్నాయి. గతంలో బలమైన సంబంధాలు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయి. అయితే, మనం ఎదుర్కొంటున్నది తాత్కాలిక అంతరాయం మాత్రమే కాదు.. నిర్మాణాత్మక మార్పులు' అని ఆమె అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందన్నారు.

## రెండేళ్ల లోపు చిన్నారులకు దగ్గు మందు వాడకండి.. కేంద్ర ఆరోగ్య శాఖ కీలక ఆదేశాలు




దగ్గు మందు కారణంగా మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో 11 మంది చిన్నారులు మరణించడం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ నేపథ్యంలోనే దగ్గు మందు వినియోగంపై కేంద్ర ప్రభుత్వం కీలక సూచనలు చేసింది. రెండేళ్లలోపు చిన్నారులకు దగ్గుమందు వాడకూడదని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్ఎస్) హెచ్చరికలు జారీ చేసింది. రెండు నుంచి ఐదేళ్ల లోపు పిల్లలకు అత్యవసరమైతే పరిమితంగా మాత్రమే దగ్గు మందు వాడాలని సూచించింది. మధ్యప్రదేశ్ చింద్వారా జిల్లాలో సెప్టెంబర్ 7వ తేదీ నుంచి 20వ తేదీ మధ్య దాదాపు 15 రోజుల్లో కిడ్నీ వైఫల్యం కారణంగా 9 మంది మరణించారు. రాజస్థాన్‌లోని సికార్ జిల్లాలో కూడా ఇలాంటి మరణాలే నమోదయ్యాయి. అయితే వారిలో ఐదుగురు కోల్డ్‌రెఫ్ మరొకరు నెక్స్‌ట్రో సిరప్ తీసుకున్నట్లుగా అధికారులు గుర్తించారు. దీంతో కేంద్ర ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ఈ dextromethorphan hydrobromide సిరప్‌లపై అత్యవసర పరిశోధనలు ప్రారంభించింది. నేషనల్ సెంటర్ ఫర్ డిసీస్ కంట్రోల్, ది నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ, ది సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్, ఇతర ఏజెన్సీలు మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో పర్యటించాయి. చిన్నారుల మరణానికి ముందు వాడిన దగ్గు మందు శాంపిళ్లను పరిశీలించింది. ఆయా దగ్గు మందులు కలుషితం కాలేదని తేల్చాయి. అలాగే వాటిలో హానికారకమైన డైఎథిలీన్ గ్లైకాల్ ఎథిలీన్ గ్లైకాల్ వంటి కిడ్నీలకు హాని కలిగించే రసాయనాలు లేవని తేల్చింది. ఈ నేపథ్యంలోనే చిన్నారులకు దగ్గు మందును పరిమితంగా వాడాలని డీజీహెచ్ఏ ఆదేశాలు జారీ చేసింది. చిన్నారుల్లో దగ్గు మెడిసిన్ వాడకపోయినా వాటంతట అదే తగ్గుతుందని తెలిపింది. సరిపడా నిద్రతో పాటు సరైన జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందని పేర్కొన్నారు. దగ్గు మందు తీసుకోవడం వల్ల చిన్నారులు మరణించిన ఘటనపై మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. జలుబు, జ్వరంతో వచ్చే చిన్నారులకు సొంతంగా చికిత్స అందించకూడదని.. తమ వద్దకు వచ్చిన పేషెంట్లను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని ఆదేశించింది. మరోవైపు dextromethorphan hydrobromide syrup బ్యాచ్‌ల పంపిణీని రాష్ట్రవ్యాప్తంగా నిలిపివేశారు.

# నేహా శెట్టి పాట ప్లస్సయ్యిందా!



ఎడిటింగ్ లో తీసేసిన ఓజి ఐటెం సాంగ్ ని ఇటీవలే జోడించిన సంగతి తెలిసిందే. నేహా శెట్టి మీద బ్యాంకాక్ లో షూట్ చేసిన ఈ ప్రత్యేక గీతం వల్ల పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదు. ప్రీ క్లైమాక్స్ కు ముందు పవన్ కళ్యాణ్ గాయపడితే ఇమ్రాన్ హాష్మీ వచ్చే టైంలో దర్శకుడు సుజిత్ దీనికి ప్లేస్ మెంట్ ఇచ్చాడు. అయితే సీరియస్ గా జరుగుతున్న నెరేషన్ లో ఇది అడ్డం వస్తుందని భావించి ఫస్ట్ వెర్షన్ లో తీసేశారు. డీజే టిల్లు భామ ఆడిపాడినా ఎందుకు ఇంపాక్ట్ లేదంటే అందులో పవన్ కళ్యాణ్ డాన్స్ చేయడం లాంటివేవీ లేవు కాబట్టి. తమన్ కూడా మిగిలిన సాంగ్స్ రేంజ్ లో దీన్ని కంపోజ్ చేయలేదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఏతావాతా చెప్పేదేంటంటే నేహా శెట్టి పాట వల్ల కలిగిన ప్రయోజనం పెద్దగా లేదు. అందుకే తను కూడా ఒకచోట తప్ప ఎక్కడా ఓజి గురించి చెప్పడం కానీ, పవన్ కళ్యాణ్ తో స్క్రీన్ పంచుకున్నందుకు ఎగ్ జైట్మెంట్ చూపించడం కానీ ఏమి చేయలేదు. ఒకే ఫ్రేమ్ లో ఇద్దరు లేనప్పుడు తను మాత్రం ఏం చేస్తుంది. ఒక్కటి మాత్రం వాస్తవం. ఫ్లోకు అడ్డం వస్తాయని తీసేసిన పాటల వల్ల అమాంతం కలెక్షన్లు పెరగడం లాంటివి ఉండవు. దేవర, మిరాయ్ ఎంత పెద్ద హిట్టయినా తర్వాత యాడ్ చేసిన సాంగ్స్ వల్ల ఎక్కువ బెనిఫిట్ పొందలేకపోయాయి. ఒరిజినల్ గా లాక్ చేసిన వర్షన్లే బాగున్నాయని ఆడియన్స్ అనుకునేలా చేశాయి. సుహాస్ సీన్ తీసేయడం, అర్జున్ దాస్ ఫ్లాష్ బ్యాక్ అయ్యాక కాస్త ట్రిమ్ చేయడం లాంటివి కూడా కొంచెం మైనస్ అయ్యాయని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. సరే ఏదైతేనేం నేహా శెట్టిది బోనస్ గా ఫీలవ్వడం తప్ప ఎవరైనా చేయగలిగింది ఏమి లేదు. కాకపోతే మొదటిసారి ఓజి చూస్తున్న వాళ్లకు మాత్రం ఇదో స్పీడ్ బ్రేకర్ లా అనిపించడమే సమస్య.

# తట్టుకుని నిలబడుతున్న ఓజి



ఒకపక్క కాంతార చాప్టర్ 1 ఏ లెజెండ్ పాజిటివ్ టాక్ వెల్లువలా సోషల్ మీడియాని ముంచెత్తుతున్నప్పటికీ ఓజి మేనియా దాన్ని తట్టుకుని నిలబడుతోంది. దసరా పండగని క్యాష్ చేసుకునే పనిలో ఉన్న ఓజస్ గంభీర ఇప్పటిదాకా సుమారు రెండు వందల అరవై కోట్ల గ్రాస్ దాటేసి ట్రిపుల్ సెంచరీ వైపు పరుగులు పెడుతున్నాడు. 2025 హయ్యస్ట్ గ్రాసర్ గా ఉన్న సంక్రాంతికి వస్తున్నాంని అఫీషియల్ గా దాటేందుకు పరుగులు పెడుతున్నాడు. బుక్ మై షోలో గంటకు ఇప్పటికీ పది వేలకు పైగా టికెట్లు అమ్ముడుపోవడం చూస్తుంటే పవన్ సునామి బాగానే వెళ్తోందని అర్థమవుతోంది. ముఖ్యంగా నైజాం వసూళ్లు భారీగా ఉన్నాయి.ఏపీలో పది రోజుల పాటు పెంచిన టికెట్ ధరలే కొనసాగించాలని డిస్ట్రిబ్యూటర్లు నిర్ణయించుకోవడంతో దాని ప్రభావం ఆక్యుపెన్సీల మీద పడుతోంది. మెయిన్ సెంటర్స్ లో పవన్ క్రేజ్ పుణ్యమాని చెల్లిపోతోంది కానీ బిసి కేంద్రాల్లో హౌస్ ఫుల్స్ ఆలస్యంగా జరుగుతున్నాయి లేదా మొత్తం సోల్డ్ అవుట్ చేయలేకపోతున్నాయి. ఒకవేళ తెలంగాణ తరహాలో ప్రభుత్వం అనుమతించిన రెగ్యులర్ గరిష్ట ధరలే అమలులో ఉంటే ఓజి రన్ ఇంకా బలంగా ఉండేదని ట్రేడ్ టాక్. అయితే పెట్టుబడి కోణంలో చూసుకుంటే వేగంగా రికవర్ కావాలంటే పండగ టైంలో పెంపులు ఉంచేయక తప్పదు. అందుకే దాన్ని కంటిన్యూ చేస్తున్నారు. వచ్చే వారం కూడా చెప్పుకోదగ్గ రిలీజులు లేవు కాబట్టి ఓజి అంత సులభంగా డ్రాప్ అవ్వకపోవచ్చు. ఒకసారైనా చూడొచ్చనే అభిప్రాయం కామన్ ఆడియన్స్ లో రావడంతో ఫుట్ ఫాల్స్ పెరుగుతున్నాయి. అయితే కాంతార చాప్టర్ 1 ప్రభావం లేదని కొట్టి పారేయడానికి లేదు. ఎందుకంటే ఫ్యామిలీ జనాలకు దీని రూపంలో ఇంకో ఛాయస్ దొరికింది.

# స్టార్ క్రికెటర్ సోదరి.. 'బిగ్‌బాస్'లోకి వైల్డ్ కార్డ్ ఎంట్రీ



బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్ హోస్ట్‌గా 'బిగ్‌బాస్ 19' ఆగష్టులో మొదలైంది. హిందీలో కొనసాగుతున్న ఈ షో ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కించుకుంది. అయితే, ఈ షోలోకి భారత క్రికెటర్ అక్క వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇస్తున్నట్లు బాలీవుడ్‌లో వైరల్ అవుతుంది. ఈమేరకు సోషల్‌మీడియాలో పలు పోస్ట్‌లు కనిపిస్తున్నాయి. ఇండియన్ క్రికెటర్ దీపక్ చాహర్ సోదరి మాల్తీ చాహర్ హిందీ బిగ్‌బాస్–19లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ఆమె మోడల్‌గా తన కెరీర్‌ను ప్రారంభించి బాలీవుడ్ పలు సినిమాల్లో కూడా నటించింది.

సోషల్‌మీడియాలో ఆమె కంటెంట్ క్రియేటర్‌గా కూడా రాణిస్తుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో మాల్తీకి సుమారు పది లక్షలకు పైగా ఫాలోవర్స్ ఉన్నారు. ఆమె 2014లో ఫెమినా మిస్ ఫోటోజెనిక్, మిస్ సుడోకు కిరీటాలను గెలుచుకుంది.

ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాకు చెందిన ఈ బ్యూటీ 2018లో అనిల్ శర్మ దర్శకత్వం వహించిన బాలీవుడ్ చిత్రం జీనియస్ ద్వారా రూబీనా పాత్రను పోషించింది. అరవింద్ పాండే దర్శకత్వం వహించిన రొమాంటిక్ డ్రామా ఇష్క్ పాష్మినా (2022)లో ఒమిషా పాత్రను పోషించి తన నటనా నైపుణ్యాలను మరింతగా ప్రదర్శించింది. అనేక బ్రాండ్లకు ప్రచారకర్తగా కూడా ఆమె పనిచేస్తోంది. ఇన్‌స్టాలో గ్లామరస్ ఫొటోలు, ఫ్యాషన్ పోస్ట్‌లతో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటుంది. 2018లో ఐపీఎల్ మ్యాచ్‌లో మిస్టరీ గర్ల్‌గా ఫేమస్ అయ్యింది. ఆ తరువాత ఆమె దీపక్ చాహర్ సోదరి అని ప్రపంచానికి తెలిసింది.

# 21 నిమిషాల్లో 100 పరుగులు



క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీల గురించి మాట్లాడినప్పుడు, చాలామంది తక్కువ బంతుల్లో వచ్చిన సెంచరీలను గుర్తు చేసుకుంటారు. కానీ, కేవలం 21 నిమిషాల్లోనే సెంచరీ సాధించిన రికార్డు ఏ ఆటగాడి పేరు మీద ఉందో చాలా తక్కువ మందికి తెలుసు. ఈ అద్భుతమైన ఘనత సాధించింది ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ గ్లెన్ చాపెల్. క్రికెట్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీల గురించి చర్చ వచ్చినప్పుడల్లా బంతుల ఆధారంగా సాధించిన సెంచరీలు మాత్రమే గుర్తుకు వస్తాయి. కానీ, టైం ఆధారంగా అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ గ్లెన్ చాపెల్ పేరు మీద ఉంది. చాపెల్ 1993లో ఒక ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లో కేవలం 21 నిమిషాల్లోనే సెంచరీ బాది సంచలనం సృష్టించాడు. ఈ రికార్డు 32 సంవత్సరాల తర్వాత కూడా అజేయంగా నిలిచి ఉంది. లంకాషైర్ తరపున ఆడుతున్న చాపెల్ 1993 జూలై 15న గ్లామోర్గన్ పై ఈ అద్భుతాన్ని సాధించాడు. లంకాషైర్ రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయడానికి దిగినప్పుడు, చాపెల్ ఓపెనర్‌గా క్రీజ్‌లోకి వచ్చాడు. క్రీజ్‌లోకి అడుగుపెట్టిన వెంటనే అతను బౌలర్లపై విరుచుకుపడ్డాడు. చాపెల్ కేవలం 21 నిమిషాల్లో, 27 బంతుల్లోనే సెంచరీని పూర్తి చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతని బ్యాట్ నుండి 10 ఫోర్లు, 9 సిక్సర్లు వచ్చాయి. సమయం పరంగా ఇది ఫస్ట్ క్లాస్ క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకు నమోదైన అత్యంత వేగవంతమైన సెంచరీ. అంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన టమ్ మూడీ పేరు మీద ఉండేది. మూడీ 1990లో వార్విక్‌షైర్ పై గ్లామోర్గన్ తరపున ఆడుతూ కేవలం 26 నిమిషాల్లో సెంచరీ చేశాడు. చాపెల్, మూడీ రికార్డును బద్దలు కొట్టి కొత్త చరిత్ర సృష్టించాడు. తొలి ఇన్నింగ్స్‌లో లంకాషైర్ 310 పరుగులు చేసింది. సమాధానంగా, గ్లామోర్గన్ 303 పరుగులకు తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దీంతో లంకాషైర్‌కు కేవలం 7 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది.ఆ తర్వాత చాపెల్ ధనాధన్ ఇన్నింగ్స్‌తో లంకాషైర్ కేవలం 12 ఓవర్లలోనే 235 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. గ్లామోర్గన్‌కు 243 పరుగుల లక్ష్యం లభించింది, దీనిని వారు కేవలం 52.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి సాధించారు. చాపెల్ తుఫాన్ సెంచరీ జట్టును గెలిపించలేకపోయినప్పటికీ, క్రికెట్ చరిత్రలో ఈ ఇన్నింగ్స్ శాశ్వతంగా నిలిచిపోయింది.

గ్లెన్ చాపెల్ దేశీయ క్రికెట్ కెరీర్ అద్భుతంగా సాగింది. కానీ, అంతర్జాతీయ క్రికెట్‌లో అదృష్టం అతనితో లేదు. 2006లో అతను ఇంగ్లాండ్ తరపున వన్డే అరంగేట్రం చేశాడు, కానీ అదే మ్యాచ్‌లో గాయపడ్డాడు. కేవలం నాలుగు ఓవర్లు వేసిన తర్వాత అతన్ని మైదానం నుండి బయటకు తీసుకెళ్లారు, ఆ తర్వాత అతనికి మళ్లీ ఇంగ్లాండ్ జట్టు జెర్సీ ధరించే అవకాశం రాలేదు. 32 సంవత్సరాల తర్వాత కూడా చాపెల్ రికార్డు చెక్కుచెదరకుండా ఉంది. నేటి వేగవంతమైన క్రికెట్, టీ20 యుగంలో కూడా ఇంత తక్కువ సమయంలో సెంచరీ సాధిం చిన ఆటగాడు మరెవరూ రాలేదు. అందుకే క్రికెట్ అభిమాను లకు ఈ ఇన్నింగ్స్ ఒక లెజెండరీ కథ కంటే తక్కువ కాదు.

## స్పోర్ట్స్

# 14 ఏళ్ల తర్వాత మళ్లీ భారత్‌కు మెస్సీ



ఫుట్‌బాల్ ప్రపంచాన్ని తన అద్భుతమైన ఆటతీరుతో మంత్రముగ్ధుల్ని చేస్తున్న దిగ్గజ ఆటగాడు లియోనెల్ మెస్సీ, దాదాపు 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ భారత గడ్డపై అడుగు పెట్టబోతున్నారు. భారత పర్యటన ఖరారైనట్లు నిర్వాహ కులు ప్రకటించడంతో దేశంలోని ఫుట్‌బాల్ అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ పర్యటనలో భాగంగా ఆయన దేశంలోని పలు నగరాలను సందర్శించనున్నారు.అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ లియోనెల్ మెస్సీ "గోట్ టూర్ ఆఫ్ ఇండియా 2025" పేరుతో భారత్‌లో పర్యటించనున్నారు. డిసెంబర్ 13 నుంచి 15 వరకు మూడు రోజుల పాటు జరగనున్న ఈ టూర్‌లో భాగంగా మెస్సీ మొదట కోల్‌కతా, ముంబై, ఢిల్లీ నగరాలను సందర్శించనున్నారు. త్వరలోనే నాలుగో నగరాన్ని కూడా ప్రకటిస్తామని ఈవెంట్ మేనేజర్ తెలిపారు. 2011లో అర్జెంటీనా జాతీయ జట్టుతో కలిసి కోల్‌కతాలో వెనిజులాపై ఒక ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడిన తర్వాత మెస్సీ భారత్‌కు రావడం ఇదే తొలిసారి.ఈ పర్యటనపై మెస్సీ స్పందిస్తూ తన పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. "భారత్ చాలా ప్రత్యేకమైన దేశం. 14 ఏళ్ల క్రితం ఇక్కడికి వచ్చినప్పటి మధుర జ్ఞాపకాలు నాకింకా గుర్తున్నాయి. అప్పటి అభిమానుల స్పందన అద్భుతం. ఇప్పుడు కొత్త తరం అభిమానులను కలుసుకోవడానికి, ఫుట్‌బాల్‌పై నాకున్న ఇష్టాన్ని వారితో పంచుకోవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని మెస్సీ పేర్కొన్నారు.ఈ పర్యటనలో భాగంగా కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియం, ముంబైలోని వాంఖడే స్టేడియం, ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా కోల్‌కతాలో మెస్సీ విగ్రహాన్ని ఆవిష్కరించడంతో పాటు, ఓ కొత్త స్వచ్ఛంద సంస్థ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించనున్నారు. అంతేకాకుండా పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల ముఖ్య నేతలతో పాటు, స్థానిక క్రీడా, సినీ ప్రముఖులతో కూడా మెస్సీ సమావేశం కానున్నారు.ఈ డిసెంబర్ పర్యటనకు ముందే, నవంబర్‌లో అర్జెంటీనా ప్రపంచకప్ విజేత జట్టుతో కలిసి మెస్సీ కొచ్చిలో ఓ మ్యాచ్ ఆడనుండటం విశేషం. ఫిఫా అంతర్జాతీయ విండోలో భాగంగా అర్జెంటీనా జట్టు ఈ మ్యాచ్ ఆడనుంది.

# వెస్టిండీస్‌ని మట్టి కరిపించిన భారత బౌలర్లు



వెస్టిండీస్‌తో తొలి టెస్టు మ్యాచ్‌లో భారత బౌలర్లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో పేసర్లు మహమ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా నిప్పులు చెరగడంతో కరేబియన్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 162 పరుగులకే కుప్పకూలింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న వెస్టిండీస్ నిర్ణయం పూర్తిగా బెడిసికొట్టింది.ఆట ప్రారంభమైనప్పటి నుంచే భారత బౌలర్లు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. ముఖ్యంగా, మహమ్మద్ సిరాజ్ (4/40) తన పదునైన బౌలింగ్‌తో విండీస్ బ్యాటింగ్ ఆర్డర్‌ను కకావికలం చేశాడు. కీలకమైన టాప్ ఆర్డర్ బ్యాటర్లను పెవిలియన్ చేర్చి జట్టుకు శుభారంభం అందించాడు. అతనికి జస్ప్రీత్ బుమ్రా (3/42) కూడా తోడవడంతో విండీస్ ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోతూ తీవ్ర ఒత్తిడికి గురైంది.వెస్టిండీస్ బ్యాటర్లలో జస్టిన్ గ్రీవ్స్ చేసిన 32 పరుగులే అత్యధిక స్కోరు కావడం వారి బ్యాటింగ్ వైఫల్యానికి అద్దం పడుతోంది. షాయ్ హోప్ (26), కెప్టెన్ రోస్టన్ చేజ్ (24) కాసేపు క్రీజులో నిలిచినా, భారత బౌలర్ల ధాటికి ఎక్కువసేపు నిలవలేకపోయారు. పేసర్లు విజృంభించిన తర్వాత స్పిన్నర్లు కూడా తమ వంతు పాత్ర పోషించారు. కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు పడగొట్టగా, వాషింగ్టన్ సుందర్ ఒక వికెట్ తీశాడు. మొత్తం మీద 44.1 ఓవర్లలోనే విండీస్ ఇన్నింగ్స్ ముగిసింది. తొలి రోజు ఆటలోనే ప్రత్యర్థిని తక్కువ స్కోరుకు ఆలౌట్ చేసి, టీమిండియా మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించింది.అనంతరం, తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా 2 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 1 పరుగు చేసింది. ఓపెనర్లు కేఎల్ రాహుల్ (1 బ్యాటింగ్), యశస్వి జైస్వాల్ (0 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.